# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 2 | సంచిక : 205 | ఎడిటర్ : వి. శ్రీనివాసరావు | పేజీలు :8 | శుక్రవారం 17 అక్టోబర్ 2025




## మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ

- మరో 140 మంది లొంగు'బాట'
- నక్సలైట్లందరూ లొంగిపోవడానికి 70కి పైగా ఆయుధాలను తీసుకువస్తున్నట్లు సమాచారం
- బైరామ్‌గఢ్ నుండి ఇంద్రావతి నదిపై ఉన్న ఉస్పారి ఘాట్ వరకు భద్రతా దళాలు గట్టి భద్రతను మోహరించాయి
- ఉస్పారి ఘాట్ మార్గంలో బయటి వ్యక్తులెవరినీ ప్రయాణించడానికి అనుమతించడం లేదు.



## లాలూకు రాహుల్ ఫోన్.. సీట్ల ఒప్పందంపై మంతనాలు

- పోటీ విషయంలో ఒక ఒప్పందాన్ని ఖరారు చేయాలని ఇరు పార్టీలు లక్ష్యంగా పెట్టుకున్నాయని సమాచారం.
- బీహార్ ఎన్నికలకు సంబంధించి మొదటి దశ నామినేషన్లు ఇప్పటికే ప్రారంభమయ్యాయి
- అయినప్పటికీ కీలక మిత్రపక్షాలైన ఆర్జేడీ, కాంగ్రెస్ మధ్య ఇంతవరకూ సీట్ల కేటాయింపు విషయంలో ఏకాభిప్రాయం కుదరలేదు.



## వెనెజువెలాలో సీఐఏ రహస్య ఆపరేషన్‌కు ట్రంప్ గ్రీన్ సిగ్నల్!

- వెనెజువెలా నుంచి పెద్ద మొత్తంలో మాదకద్రవ్యాలు వస్తున్నాయి
- సముద్రం ద్వారా వస్తున్న వాటిని అడ్డుకోవడంతో పాటు ఆ దేశ ప్రజలు ఇక్కడ నేరాలకు పాల్పడి యూఎస్ జైళ్లలో ఉంటున్నారు
- మాదక ద్రవ్యాలు రావడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదటి నుంచి ఆగ్రహం వ్యక్తంచేస్తున్న సంగతి తెలిసిందే.

# దేశ ఆర్థిక విప్లవానికి ఏపీ కీలక ప్రాంతం



- కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్ ప్రగతిని నాశనం చేశాయి
- రైల్వే రంగంలో కొత్త యుగం ప్రారంభమైంది
- దేశపు తొలి అతిపెద్ద ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కేంద్రం విశాఖలో ఏర్పాటు కాబోతోంది
- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ నాయకత్వంలో అభివృద్ధి దిశగా రాష్ట్రం
- కర్నూలు బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

**కర్నూలు**

దేశ ఆర్థిక విప్లవానికి ఆంధ్రప్రదేశ్ ఓ కీలక ప్రాంతంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. కర్నూలు శివారులోని నన్నూరు వద్ద 'సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్' పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ.. శ్రీకాకుళం నుంచి ఆంగుల్ వరకూ గ్యాస్ పైప్ లైన్ ను జాతికి అంకితం చేశాం. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం వేగంగా అభివద్ధి దిశగా నడుస్తోంది. 20 వేల సిలిండర్ల సామర్థ్యంతో ఇండేన్ బాటిలింగ్ ప్లాంట్‌ను చిత్తూరులో ప్రారంభించాం. మల్టీమోడల్ ఇన్ఫ్రా ప్రాజెక్టులతో కనెక్టివిటీ పెంచుతున్నాం. సబ్బవరం నుంచి షీలా నగర్ వరకూ కొత్త హైవేతో కనెక్టివిటీ పెరిగింది. రైల్వే రంగంలో కొత్త యుగం ప్రారంభమైంది... ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందేలా ప్రాజెక్టులను ప్రారంభించుకున్నాం. వికసిత్ భారత్ 2047

- మిగతా3లో




## జీఎస్టీ సంస్కరణలతో రాష్ట్రప్రజలకు రూ.8వేల కోట్ల లబ్ధి

- ఆంధ్రప్రదేశ్ కు అన్నివిధాలా ప్రధాని మోడీ సహకారం
- డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ తో ఏపిలో అభివృద్ధి పరుగులు
- కర్నూలు సూపర్ జిఎస్ టి - సూపర్ సేవింగ్స్ సభలో మంత్రి లోకేష్

**కర్నూలు**

ఆంధ్రప్రదేశ్ అన్నా, ఇక్కడి ప్రజలు అన్నా ప్రధాని మోడీజీకి అపారమైన ప్రేమ. 16నెలల్లో నాలుగుసార్లు రాష్ట్రానికి వచ్చారు, మనం అడిగిన అన్ని కోరికలు తీరుస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో నంబర్ 1 కావాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. గుజరాత్ లో ప్రభుత్వ కొనసాగింపు వల్లే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందిందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ వేడుకల్లో భాగంగా కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు చెక్ పోస్టు సమీపంలో జరిగిన బహిరంగ సభలో

- మిగతా3లో



## నక్సలిజంపై పోరులో ఇది గుర్తుంచుకోదగ్గ రోజు

- రెండు రోజుల వ్యవధిలో 258 మంది మావోయిస్టులు లొంగిపోయారు
- భారత రాజ్యాంగంపై తమ విశ్వాసాన్ని ప్రకటిస్తూ హింసను త్యజించాలనే వీరి నిర్ణయాన్ని అభినందిస్తున్నాం
- నక్సలిజం మార్గంలో ఇంకా కొనసాగుతున్న వారు తమ ఆయుధాలను విడిచిపెట్టి ప్రధాన స్రవంతిలో చేరాలి
- హోంమంత్రి అమిత్ షా

# రాయలసీమకు హైకోర్టు బెంచ్!

- కేంద్ర సహకారంతో రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు
- సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో సీఎం చంద్రబాబు
- రూ.13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు



**కర్నూలు**

రాయలసీమకు త్వరలో హైకోర్టు బెంచ్ రానుందని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. గురువారం కర్నూలులో ఏర్పాటు చేసిన సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్, బచత్ ఉత్సవ్ బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. జీఎస్టీ 2.0 సంస్కరణలతో దేశ ప్రగతి వేగాన్ని పెంచటంలో ప్రధాని మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారని సీఎం ప్రశంసించారు. తాను చూసిన ప్రధానుల్లో మోదీ అత్యంత ప్రగతిశీల నేత అని అన్నారు. దేశ అభివద్ధి కోసం ఆయన కీలకమైన సంస్కరణలు తీసుకువచ్చారని తద్వారా ప్రపంచవ్యాప్తంగా భారత్ అగ్రస్థానానికి చేరుకుంటోందని అన్నారు. 11 ఏళ్ల క్రితం 11వ స్థానంలో ఉన్న భారతదేశం ప్రధాని మోదీ సంకల్పంతో ఇప్పుడు 4వ స్థానానికి చేరిందని... వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా 2047కు దేశం సూపర్ పవర్ గా మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

- మిగతా3లో


## కూటమి ప్రభుత్వం 15 ఏళ్లు స్థిరంగా కొనసాగాలి



- ప్రధానమంత్రి మోదీ నిర్ణయంతో ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.20 వేల ప్రయోజనం
- కర్నూలు బహిరంగ సభలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**కర్నూలు**

కూటమి ప్రభుత్వం 15 ఏళ్లు స్థిరంగా కొనసాగాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారు. గురువారం కర్నూలులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నిర్ణయంతో ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.20 వేల ప్రయోజనం కలిగింది. ఆత్మ నిర్భర భారత్ తో దేశాన్ని ప్రపంచ పటంలో నిలిపిన నాయకుడు మోదీ. పెట్టుబడులు రావాలంటే ప్రభుత్వాలపై నమ్మకం ఉండాలి. 'దేశంలో పన్నుల భారం పెరగడమే తప్ప ఎప్పుడూ తగ్గిన దాఖలాలు ఉండవు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణతో పేదలు, సామాన్యులకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతుంది.




## భారత ఆర్థిక వ్యవస్థకు మా చమురు చాలా ముఖ్యం

- ట్రంప్ వ్యాఖ్యలపై రష్యా రెస్పాన్స్
- రష్యా డిస్కౌంట్‌పై భారత్‌కు చమురు ఎగుమతి చేస్తున్నది
- దాంతో ఆ దేశానికి ఆర్థికంగా ఎంతో ప్రయోజనం చేకూరుతున్నది
- రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంతో ఉక్రెయిన్‌తో యుద్ధానికి రష్యా సాయపడినట్లు అవుతుంది

## గుజరాత్ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ

- గుజరాత్ మంత్రులంతా రాజీనామా..
- శుక్రవారం ఉదయం 11.30 గంటలకు గుజరాత్ కొత్త మంత్రివర్గం ఏర్పడనున్నది
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమక్షంలో గాంధీనగర్‌లోని మహాత్మా మందిర్‌లో కొత్త మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయనున్నది



# పోటీ యుగంలోవిద్యార్థులు నైపుణ్యాలను ఏర్పరచుకోవాలి






ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మయ్య

గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు (శుభోదయం న్యూస్):

ప్రస్తుత పోటీయుగంలో విద్యార్థులు నైపుణ్యాలను ఏర్పరచుకుని ముందుకు సాగాలని అప్పుడే విజయం సాధించవచ్చని ఎస్కెపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మయ్య అన్నారు గురువారం ఎస్కెపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో ఈరోజు కళాశాల వాణిజ్య విభాగం ఇన్చార్జ్ డాక్టర్ రాఘవేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో, ప్రిన్సిపల్ డా. ఎ. లక్ష్మయ్య అధ్యక్షతన, స్థానిక మున్సిపల్ మెప్మా సౌజన్యంతో విద్యార్థులకు పారిశ్రామిక ఔత్సాహికత అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డి. మద్దయ్య, ఏపీ టిట్కో గుంతకల్ మున్సిపాలిటీ, మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ప్రస్తుతం మార్కెట్లో సంచలం సృష్టిస్తున్న ఏఐ టూల్స్ ద్వారా స్కిల్స్ ని అప్డేట్ చేసుకొని వ్యాపార నైపుణ్యాలను మెరుగు పరచుకొని, రాబోవు రోజుల్లో మంచి వ్యాపారవేత్తలుగా ఎదగాలని తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమానికివిచ్చేసిన కిరణ్మయి మాట్లాడుతూ విద్యార్థులు నూతన ఆలోచనలు ఆవిష్కరణ ద్వారా ముందుకు వచ్చినట్లయితే వారికి తగిన సలహాలు సూచనలు చేస్తూ ఆర్థిక వనరులను ఏ విధంగా సమకూర్చుకోవాలో సవివరంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం లో భాగస్వాములు అవ్వడం చాలా సంతోషకరంగా ఉందని, విద్యార్థులు వక్తలు చెప్పిన విషయాల్ని అవగాహన చేసుకుని, వాళ్ల సూచనలు సలహాలు ప్రకారం రాబోవు రోజుల్లో నూతన ఆవిష్కరణ గాలించి వ్యాపారవేత్తలుగా ఎదగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు డా. కే గోపి నాయక్, డా. ఆర్ నాగరాజు, శ్రీమతి జమీల బిబి, ఎన్. ఎ .అల్తాఫ్, కే రాజశేఖర్, బి శివ ప్రసాద్, జహీరుల్ల పాల్గొనడం జరిగింది

# చిత్తడి నేలల గుర్తింపు... సంరక్షణతో పర్యాటక అభివృద్ధికి శ్రీకారం

-మొదటిపేజీ తరువాయి

పరిరక్షణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దక్షిణ భారతదేశ చరిత్రలో ఒకేసారి ఇంత పెద్ద ఎత్తున చిత్తడి నేలలకు గుర్తించిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ చరిత్ర సృష్టించబోతోందని తెలిపారు. అందులో సోంపేట, తవిటి మండలాల పరిధిలో వేలాది ఎకరాల్లో విస్తరించి వున్న మూడు చిత్తడి నేలలను అనుసంధానిస్తూ భారీ పర్యాటక ప్రాజెక్టుకు రూపకల్పన చేయనున్నట్టు తెలిపారు. కొల్లేరు మాదిరిగా మరిన్ని చిత్తడి నేలలకు రాంసర్ గుర్తింపు దక్కేలా అటవీ శాఖ వన్యప్రాణి విభాగం ఆధ్వర్యంలో చర్యలు చేపడతామని చెప్పారు.

మంగళవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పవన్ కళ్యాణ్ అధ్యక్షతన స్టేట్ వెట్ ల్యాండ్ అథారిటీ సమావేశం జరిగింది. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా చిత్తడి నేలల భౌగోళిక సరిహద్దుల గుర్తింపు, అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "సుప్రీం కోర్టు ఆదేశాలకు లోబడి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చిత్తడి నేలల భౌగోళిక గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా 23,450 చిత్తడి నేలలు ఉన్నాయి. అందులో 99.3 శాతం నేలలకు డిజిటల్ సరిహద్దుల గుర్తింపు ప్రక్రియ పూర్తయ్యింది. వీటికి ఈ నెల 28 లోపు భౌతిక సరిహద్దుల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది. అందుకోసం అటవీ శాఖ, రెవెన్యూ, సర్వే విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి ఆ ప్రక్రియను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలి.పోరాటయాత్రలో సోంపేట చిత్తడి నేలలను పరిశీలించానుచిత్తడి నేలల గుర్తింపు, అభివృద్ధి ప్రక్రియలో అన్ని రాష్ట్రాల కంటే మనం ముందున్నాం. రాష్ట్ర పరిధిలో ఒకేసారి 16 చిత్తడి నేలలకు టెక్నికల్, గ్రీవెన్స్ కమిటీ ఆమోదం లభించింది. వీటిని అధికారికంగా గుర్తిస్తూ నోటిఫై చేయబోతున్నాం. దక్షిణ భారత దేశ చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున ఒకేసారి చిత్తడి నేలలకు గుర్తింపు ఇచ్చి చరిత్ర సృష్టించబోతున్నాం. అందులో సోంపేట, తవిటి మండలాల పరిధిలో 5 వేల ఎకరాల్లో విస్తరించి ఉన్న పెద్ద బీల, చిన బీల, తుంపర, చిత్తడి నేలలను ఒక కారిడార్ గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. 2018లో పోరాట యాత్ర సందర్భంగా సోంపేట



ప్రాంతంలో చిత్తడి నేలలను పరిశీలించాను. పర్యవేక్షణ లేక పేద బీల, చిన బీల ప్రాంతం ఆక్రమణలకు గురైన విషయం స్థానికులు నా దృష్టికి తీసుకువచ్చారు. అధికారంలోకి వస్తే ప్రకృతి ప్రసాదితమైన ఆ చిత్తడి నేలలకు రక్షణ కల్పించడంతోపాటు అభివృద్ధి చేయాలని భావించాము. అటవీ, పర్యావరణ శాఖ మంత్రిగా సోంపేట చిత్తడి నేలలకు అధికారిక గుర్తింపు తీసుకువచ్చే చర్యల్లో భాగస్వామి కావడం ఆనందంగా ఉంది. పెద బీల, చిన బీల, తుంపర కలిపి వేలాది ఎకరాల్లో విస్తరించి ఉన్న చిత్తడి నేలల గుర్తింపు ప్రక్రియ పూర్తయిన అనంతరం ఆ ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తాం. ఎకో టూరిజం అభివృద్ధి చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. అనంతపురం జిల్లా పరిధిలోని వీరాపురం, రాజమండ్రి సమిపంలోని పుణ్యక్షేత్రంలో విస్తరించి ఉన్న చిత్తడి నేలలు అరుదైన పక్షి జాతులకు నెలవుగా ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో ప్రత్యేక పక్షుల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా చర్యలు తీసుకుంటాం. రాష్ట్రంలోనే అతిపెద్ద చిత్తడినేలగా రాంసర్(అంతర్జాతీయ) గుర్తింపు పొందిన కొల్లేరు లాంటి సరస్సుల పరిరక్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. కొల్లేరు చిత్తడి నేల పరిరక్షణ కోసం అటవీశాఖ వన్యప్రాణి విభాగం ఆధ్వర్యంలో 'కొల్లేరు లేక్ మేనేజ్మెంట్ అథారిటీ ఏర్పాటు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించాను. రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిన మిగిలిన చిత్తడి నేలలకు కూడా అంతర్జాతీయ గుర్తింపు లభించేందుకు కృషి చేయాలి" అని చెప్పారు. ఈ సమావేశంలో సీసీఎల్ఏ జయలక్ష్మి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, పీసీసీఎఫ్ పి.వి. చలపతిరావు, అటవీశాఖ సలహాదారు మల్లికార్జునరావు, ఏపీసీసీఎఫ్ శాంతిప్రియ పాండే, అటవీ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎస్. శరవణన్, డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి ఫరిదా థంపాల్, ప్రముఖ శాస్త్రవేత్తలు రామ సుబ్రహ్మణ్యన్, డాక్టర్ గోల్డిన్ ఖుద్రోస్, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పరకామణి పాపం ఎవరిది...

**తిరుమల :** దేవ దేవుడి సన్నిధి. ఏడు కొండల వాడి ఖజానా. శేషాద్రివాసుడి హుండీ లెక్కించే అవకాశమే అదృష్టం. కానీ అందులో కూడా చేతివాటం ప్రదర్శించి పాపం అంటగట్టుకున్నారు కొందరు. తిరుమల తిరుపతి దేవస్థానం పరికామణి విభాగంలో జరిగిన దొంగతనం కేసు మళ్లీ లైమ్‌లైట్‌లోకి వచ్చింది. అప్పటి ఉద్యోగి రవికుమార్ 920 డాలర్లు కొట్టేశారని టీటీడీ విజిలెన్స్ అధికారులు ఏప్రిల్ 2023లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే ఏడాది సెప్టెంబర్‌లో లోక్ అదాలత్ ముందు రవికుమార్‌తో రాజీ కుదిరింది.ఈ రాజీ నిర్ణయం చట్టపరంగా ఎంతవరకు కరెక్ట్ అన్న వివాదం మొదలైంది. ఈ చోరీపై పూర్తిస్థాయి దర్యాప్తు జరగలేదని..ఓ జర్నలిస్టు హైకోర్టులో పిటిషన్ వేయడంతో మళ్లీ చర్చ స్టార్ట్ అయింది. పరకామణి చోరీ కేసుకు సంబంధించి..ఖజానా రికార్డులు, రాజీ ఒప్పంద పత్రాలు సీజ్ చేయాలని హైకోర్టు సూచించింది. అయితే పోలీస్ అధికారులు కోర్టు ఆదేశాలను పాటించలేదని లేటెస్ట్‌గా న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏకంగా పోలీస్ స్టేషన్లనే మూసివేయండి అంటూ ఘాటుగా స్పందించింది. దీంతో వెంటనే సీఐడీ అధికారులు రంగంలోకి దిగారు. పరకామణి కేసుకు సంబంధించి టీటీడీ పాలక మండలి తీర్మానాలు.. లోక్ అదాలత్‌లో రాజీ చేసిన ఫైల్స్ అన్ని పరిశీలించారు సీఐడీ అధికారులు. ఆ డాక్యుమెంట్స్ అన్నీ సీజ్ చేశారు. సీసీ ఫుటేజీను కూడా పరిశీలిస్తున్నామని అధికారులు చెప్తున్నారు. పరకామణి చోరీ కేసు నమోదైన తిరుమల వన్ టౌన్ పీఎస్‌లో రికార్డుల పరిశీలించారు.లోక్ అదాలత్‌లో రాజీ తర్వాత..పరకామణి లెక్కింపులో చోరీ చేసిన రవికుమార్..టీటీడీకి రూ.14 కోట్ల విలువైన ఆస్తులను విరాళంగా ఇచ్చినట్లు గుర్తించారు. అయితే రాజీ ద్వారా నిందితుడిపై చర్యలు నిలిపివేయడమే పెద్ద వివాదం అవుతోంది. ఈ విషయంపై ఇప్పటికే టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాశ్‌రెడ్డి ఈ మధ్యే ప్రెస్‌మీట్ పెట్టి మరీ అప్పటి టీటీడీ పెద్దలపై అలిగేషన్స్ చేశారు. స్వామివారి సొమ్మును స్వాహా చేస్తే చర్యలు తీసుకోకుండా..ప్రైవేటుగా సెటిల్ చేయడమేంటి..అలా చేయడానికి మీకు ఎవరు అధికారం ఇచ్చారని ప్రశ్నించారు.శ్రీవారి హుండీని దొంగతనం చేసిన రవికుమార్ అనే వ్యక్తిని కోర్టులో నిందితుడిగా ప్రవేశపెట్టకుండానే..లోక్ అదాలత్‌లో రాజీచేయడం, అతడు చోరీ చేస్తుండగా సీసీ ఫుటేజీకి చిక్కడం వంటి బలమైన ఆధారాలు ఉన్నా చర్యలు తీసుకోకపోవడంపై కూటమి పెద్దలు డౌట్స్ వ్యక్తం చేస్తున్నారు. దాదాపు రూ.వంద కోట్ల వరకు శ్రీవారి హుండీ నుంచి దోచేశారని, 40 కోట్ల రూపాయల విలువైన ఆస్తులను బినామీ పేర్లతో రాయించుకున్నారని.. భూమన కరుణాకర్‌రెడ్డి టార్గెట్‌గా అలిగేషన్స్ చేస్తున్నారు కూటమి నేతలుఆ మధ్య టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాష్ రెడ్డి బయటపెట్టిన వీడియోతో తిరుమల వేదికగా రాజకీయం మరోసారి వేడెక్కింది. అయితే తన మీద వచ్చిన ఆరోపణలపై భూమన కరుణాకర్‌రెడ్డి కూడా సీరియస్‌గానే రియాక్ట్ అయ్యారు. తాను టీటీడీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు పరకామణిలో దొంగతనం జరిగినట్లు నిరూపిస్తే తల నరుక్కుంటానని సవాల్ చేశారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే రవికుమార్ శ్రీవారి హుండీ లెక్కింపులో దొంగతనం చేశారని భూమన అంటున్నారు.రవికుమార్ కుటుంబ సభ్యులు పాప పరిహారంగా తమ ఆస్తులను టీటీడీకి రాసిచ్చారని చెప్తున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే పరకామణి చోరీ జరిగిందని.. రవికుమార్ అనే వ్యక్తి వెనుక వైసీపీ నేతల హస్తం ఉందని కూటమి ఆరోపిస్తోంది. ఒక ఉద్యోగి టీటీడీకి రూ.14కోట్లు రాసిచ్చారంటే..శ్రీవారి ఖజానా నుంచి ఎంత కొట్టేశారో అర్థం చేసుకోవచ్చంటున్నారు.పైగా రవికుమార్ నుంచి అప్పుడు టీటీడీలో కీలకంగా ఉన్న నేతలు ఆస్తులు రాయించుకున్నారని కూడా ఆరోపిస్తున్నారు. ఇప్పుడు సీఐడీ విచారణతో ఇది ఎవరికి మెడకు చుట్టుకుంటుందోనన్న టెన్షన్ మొదలైంది. ఇప్పటికే రోజుకో ఇష్యూ ఏపీ పాలిటిక్స్‌ను షేక్ చేస్తోంది. ఇప్పుడు పరకామణి ఎపిసోడ్ ఎటు దారితీయబోతోంతో.. ఎవరెవరు బుక్ అవుతారో వేచి చూడాలి మరి.

## విద్యార్థికి రక్తం వచ్చేలాగా కొట్టిన ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలి

బ్రహ్మంగారిమఠం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):





మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న సుశాంత్ విద్యార్థిని తెలుగు ఉపాధ్యాయులు నారాయణస్వామి ఎలక్ట్రిక్ వైర్ తో విద్యార్థిని రక్తం వచ్చేలా కొట్టడం జరిగినది. అందుకు విద్యార్థులతో కలసి సీపీఎం వారు పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పేటువంటి ఉపాధ్యాయులే విద్యార్థులను చితక బాదటం రక్తం వచ్చేలాగా కొట్టడం అనేది చాలా బాధాకరమైన విషయం,చదువు చెప్పే క్రమంలో ఉపాధ్యాయులు కొట్టడం పరిపాటే కానీ ఆపేరుతో రక్తగాయాలయ్యే విధంగా కొట్టడం ఎంత వరకు కరెక్ట్ అని వారు ప్రశ్నించారు. విద్యార్థులతో ఆందోళన చేసినప్పటికీ విద్యార్థులు ఎందుకు వెళ్లారని వాళ్ళని బెదిరించడం మంచి పద్ధతి కాదని,విద్యార్థి పై రక్తం వచ్చేలాగా కొట్టినటువంటి నారాయణస్వామి గారిని సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన చేస్తామని వారన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు సోమిరెడ్డిపల్లి అరవింద్,దేవ తదితరులు పాల్గొన్నారు.

## జిఎస్టీ సంస్కరణలతో రాష్ట్రప్రజలకు రూ.8వేల కోట్ల లబ్ధి

ప్రధాని మోడీ ముఖ్యఅతిథిగా హాజరుకాగా, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... స్థిరమైన అభివృద్ధి సాధించాలంటే ప్రభుత్వ కొనసాగింపు అనేది ముఖ్యం. ప్రధాని నరేంద్ర మోడీ వరుసగా మూడుసార్లు ప్రధాని కావడం వల్లే ప్రపంచంలో 10నుంచి 4వ అతి పెద్ద ఎకానమీగా అభివృద్ధి చెందింది. సంక్షేమం - అభివృద్ధి ప్రజా ప్రభుత్వానికి జోడెద్దుల బండి లాంటివి, కూటమి ప్రభుత్వాన్ని కొనసాగిస్తే ఏపీ అన్ని రంగాల్లో నంబర్ 1 కావడం గ్యారంటీ. పవర్ ఫుల్ పీపుల్ మేక్స్ పవర్ ప్లేసెస్. పౌరుషాల గడ్డ ఉమ్మడి కర్నూలు జిల్లా. బ్రిటిష్ వాళ్ళను గడగడ లాడించిన ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి గారు, ముత్తుకూరు గౌడప్ప గారు జన్మించిన గొప్ప నేల ఉమ్మడి కర్నూలు జిల్లా. కర్నూలు జిల్లా ప్రజల రాజసం కొండారెడ్డి బురుజు. సూపర్ జిఎస్టీ %-% సూపర్ సేవింగ్స్ తో దసరా, దీపావళి కలిపి ఒకేసారి వచ్చినట్లుగా ఉంది. అలాంటి సూపర్ పండుగను 140 కోట్ల ప్రజలకు అందించారు మన ప్రధాని నమో. పేద, మధ్య తరగతి ప్రజల పై పన్నుల భారం తగ్గించారు. ట్యాక్స్ తగ్గడం వలన ఒక్కో పేద, మధ్య తరగతి కుటుంబానికి ఏడాదికి 15 వేలు మిగులుతుంది. జిఎస్టి తగ్గించాలని నిర్ణయం తీసుకున్నప్పుడు అధికారులు ప్రభుత్వానికి వేల కోట్ల నష్టం వస్తుందని చెప్పారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినా పర్వాలేదు దేశానికి లాభం జరుగుతుందని నమో అన్నారు. నిత్యావసరాలు, విద్య, వైద్యం, వ్యవసాయం... ఇలా పేద, మధ్య తరగతి ప్రజలు ఉపయోగించే ప్రతి వస్తువు పై జీఎస్టీ తగ్గించారు. జీఎస్టీ తగ్గడంతో ప్రజలు పండగ చేసుకుంటున్నారు. పేద ప్రజల చిరునవ్వే మన నమో కి పండగ. పేద ప్రజల ఆనందమే మన నమో కి పండగ. పేదరికం లేని దేశమే మన నమో కల. జిఎస్టీ తగ్గించాలని ప్రధాని నిర్ణయం తీసుకున్న తరువాత మన ఫైనాన్స్ మంత్రి కేశవ్ వచ్చి దాదాపు 8 వేల కోట్లు నష్టపోతామని ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి చెప్పారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినా పర్వాలేదు ... పేద ప్రజలకు 8 వేల కోట్ల లాభం జరుగుతుంది కదా అని సిఎం అన్నారు. నమో ఏ నిర్ణయం తీసుకున్నా అది ప్రజల మంచి కోసమే, దానికి చంద్రబాబు గారు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారు.కేంద్రం లో మన నమో ... రాష్ట్రంలో మన సిబిఎన్. ఇది డబుల్ ఇంజిన్ సర్కార్ కాదు డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్. ప్రధాని సహాయంతో విశాఖ ఉక్కు ను కాపాడుకున్నాం. విశాఖ లో రైల్వే జోన్ ఏర్పాటు చేసుకున్నాం. పోలవరం పనులు వేగవంతం అయ్యాయి. అమరావతి పనులు వేగంగా జరగడానికి, కర్నూలు లో హై కోర్టు బెంచ్ ఏర్పాటుకు సహకరిస్తున్నారు. ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ రాష్ట్రం లో ఏర్పాటు చెయ్యమని కంపెనీ వాళ్లను కోరినప్పుడు వాళ్లు మాకు మూడు అంశాల్లో క్లారిటీ కావాలని అడిగారు. వెంటనే మన ముఖ్యమంత్రి ప్రధానిని కలిసి చెప్పిన వెంటనే ఆయన దానికి అంగీకరించారు. నమో సహకారం వల్లే భారత్ లో అతి పెద్ద స్టీల్ ప్లాంట్ ఆంధ్రప్రదేశ్ కు వచ్చింది. గూగుల్, స్పేస్ సిటీ , డ్రోన్ సిటీ, కొప్పర్తి, ఓర్వకల్ ఇండస్ట్రియల్ నోడ్, బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకు కేంద్రం సహకరిస్తోంది. దట్ ఈజ్ ద పవర్ ఆఫ్ డబుల్ ఇంజన్ బుల్లెట్ సర్కార్. నమో అంటే విక్టరీ. ఆయన ఏ కార్యక్రమం ప్రారంభించినా విజయమే. గుజరాత్ ముఖ్యమంత్రిగా, భారత దేశానికి ప్రధానిగా నమో 25 ఏళ్ళు పూర్తి చేసుకున్నారు. కష్టపడి పనిచేయడానికి ప్రత్యామ్నాయం లేదు. 25 ఏళ్లు అధికారంలో ఉన్నా మన నమో మొదటి రోజు ఎంత కష్టపడ్డారో ఇప్పటికీ అంతే హార్డ్ వర్క్ చేస్తూనే ఉన్నారు. గుజరాత్ ను పవర్ ఫుల్ స్టేట్ గా మార్చారు. ఇప్పుడు భారత దేశాన్ని సూపర్ పవర్ గా మారుస్తున్నారు. గతంలో ఉగ్రవాద దాడులు జరిగినప్పుడు. మన దేశ ప్రభుత్వాలు యూఎన్ దగ్గరకో, ఇతర దేశాల దగ్గరకో వెళ్లి సాయం కోరేవారు. మన నమో రూటే సెపరేటు. పెహల్గావ్ లో నమో కొట్టిన దెబ్బకి పాకిస్థాన్ దిమ్మ తిరిగిపోయింది. అమెరికా ట్యాక్సులు పెంచితే పెద్ద పెద్ద దేశాలు కూడా వణికిపోయాయి. నమో ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాలతో ధైర్యంగా ముందుకు సాగుతున్నారు. నమోకి దేశ ప్రజలు అంటే నమ్మకం.. మనకి నమో అంటే నమ్మకం. ఆ నమ్మకమే దేశాన్ని, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తోందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## రాయలసీమకు హైకోర్టు బెంచ్!

-మొదటిపేజీ తరువాయి

ఆపరేషన్ సింధూర్ ద్వారా సైనిక పరంగా భారతదేశ సత్తాను ప్రపంచానికి చాటేలా చేశారని ముఖ్యమంత్రి అన్నారు. ఒకే దేశం ఒకే పన్ను ఒకే మార్కెట్ నినాదంతో వచ్చిన జీఎస్టీ పన్ను విధానంలో ప్రస్తుత సంస్కరణల వల్ల 99 శాతం వస్తువులు సున్నా నుంచి 5 శాతం పన్ను పరిధిలోకి వచ్చాయని.. తద్వారా అన్ని వస్తువుల ధరలు తగ్గాయని సీఎం అన్నారు. జీఎస్టీ 2.0తో పన్నులు తగ్గి పేదలు, మధ్యతరగతికి గణనీయంగా ఉపశమనం కలిగిందని అటు వ్యాపారులు, ఎంఎస్ఎంఈ వర్గాలకూ ప్రయోజనం చేకూరుతోందని స్పష్టం చేశారు. విద్యార్థులు, రైతులు, చిరుద్యోగులు, చిరు వ్యాపారులు, వద్ధులు, కూలీలు, కార్మికులు ఇలా అన్ని వర్గాలకు లబ్ది కలిగించేలా సంస్కరణలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రతీ కుటుంబానికీ రూ.15 వేల వరకూ ఆదా అవుతుందని స్పష్టం చేశారు. దసరా నుంచి దీపావళి వరకూ జీఎస్టీ సంస్కరణల్ని పండుగలా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకూ 98 వేల ఈవెంట్లు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నట్టు వివరించారు. జీఎస్టీ బచత్ ఉత్సవ్ కాస్తా ఇవాళ భరోసా ఉత్సవ్ గా మారిందని చంద్రబాబు అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రానికి డబుల్ ప్రయోజనాలు కలుగుతున్నాయని సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పథకాలు, సూపర్ జీఎస్టీతో ప్రజలకు సూపర్ గా పొదుపు జరిగిందని సీఎం అన్నారు. ఆంధ్రప్రదేశ్ అత్యధిక పెట్టుబడులు సాధిస్తోందని విశాఖలో ఆర్సెల్లార్ మిట్టల్, 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ఏఐ డేటా హబ్ వస్తోందని, నెల్లూరులో భారత్ పెట్రోలియం కార్పోరేషన్ రిఫైనరీ వస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో విద్యుత్, రైల్వే, జాతీయ రహదారులు, పారిశ్రామిక, రక్షణ రంగాలకు చెందిన రూ. 13,429 కోట్ల విలువైన అభివద్ధి పనులకు ప్రధాని శ్రీకారం చుట్టారు. వర్చువల్ విధానం ద్వారా వివిధ ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారని పేర్కొన్నారు.

**శ్రీశైల మల్లిఖార్జునుడ్ని దర్శించిన ప్రధాని, సీఎం, డిప్యూటీ సీఎం..**

కర్నూలు విమానాశ్రయం నుంచి శ్రీశైల క్షేత్రానికి హెలికాప్టర్ లో వెళ్లిన ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శ్రీశైల మల్లిఖార్జున స్వామిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న శక్తిపీఠంలోని భ్రమరాంబ అమ్మవారిని దర్శించి.. వేదపండితుల ఆశీర్వచనాలను తీసుకున్నారు.

# జీలుగుమిల్లిలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీ





పోలవరం, ప్రతినిధి(శుభోదయం న్యూస్):

జీలుగుమిల్లిలో మండలంలో ప్రధాన కూడలిలో గురువారం సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ కార్యక్రమం అవగాహన ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హాజరయ్యి, ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. ప్రధాని కూడలి నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ జాతీయ రహదారి మీదుగా కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, "జీఎస్టీ వ్యవస్థ దేశ ఆర్థిక అభివృద్ధికి కీలకం అని, ప్రజలు వ్యాపారులు పన్ను చెల్లింపులో పారదర్శకత పాటించడం ద్వారా దేశ ఆర్థిక బలం మరింత పెరుగుతుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి, జీలుగుమిల్లి సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు, అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, జనసేన సీనియర్ నాయకులు చిర్రి శ్రీనివాస్, కూటమి నాయకులు కక్కిరాల ఉపేంద్ర, పద్దం వెంకట కృష్ణ, సీమకుర్తి శ్రీనివాస్, ఆర్టీవో అధికారులు, జీఎస్టీ అధికారులు ఇతర ప్రజా ప్రతినిధులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ముక్కంటి దేవస్థానం ఈఓ ని మర్యాదపూర్వకంగా కలిసిన కొప్పర్ల.నాగరాజు





శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నూతన పాలకమండలి సభ్యులు కొప్పర్ల.నాగరాజు ఈవో బాపిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఆయన కొప్పర్ల. నాగరాజును సన్మానించడం జరిగింది.శ్రీకాళహస్తి ఇరిగేషన్ టెక్నికల్ ఆఫీసర్ వంకీపురం.వేణు దుశ్యాలావతో ఘనంగా సన్మానించడం జరిగింది.అనంతరం ఆయన జ్ఞాన ప్రసునాంబ సమేత వాయు లింగేశ్వర స్వామిని దర్శించుకుని వేద పండితులచే ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట.చంద్రశేఖర్ విజయనగరం అనకాపల్లి జిల్లాల నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు జి సత్యనారాయణ పి.రమేష్ రాష్ట్ర సాధికార కమిటీ సభ్యులు శ్రీనివాసరావు పి.సత్యనారాయణ రాష్ట్ర సాధికారతి కమిటీ సభ్యులు కోటిపల్లి.చంద్రశేఖర్,కాకినాడ సాధికార సమితి జిల్లా అధ్యక్షులు చిప్పల.శీను, తదితరులు పాల్గొన్నారు.

# రక్షక భటుడు దొంగగా మారితే ప్రజలకు రక్షణ ఎక్కడ

**వరుస దొంగతనాల భయంతో బెంబేలెత్తుతున్న పట్టణ ప్రజలు**




నంద్యాల, ప్రతినిధి - సుధాకర్ (శుభోదయం న్యూస్):

నంద్యాల జిల్లా డోన్ పట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ఈశ్వర్ ఆచారి పట్టణంలోని శ్రీరామ నగర్ లో మహిళను కత్తితో బెదిరించి మెడలోని బంగారు గొలుసు ను అపహరించడం దుర్మార్గమని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డోన్ పట్టణ కార్యదర్శి మోట రాముడు, సహాయ కార్యదర్శి ఎన్.కె రామమోహన్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ డోన్ పట్టణంలో వరుస దొంగతనాలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్న తరుణంలో దొంగతనాలను అరికట్టాల్సిన పోలీసు దొంగతనానికి పాల్పడితే ప్రజలకు రక్షణ కల్పించేవారు ఎవరని వారు ప్రశ్నించారు. పట్టణం లోని శివారు కాలనీ లలో గంజాయి బ్యాచ్ మహిళల తో అసభ్యకరంగా ప్రవర్తించిన సంఘటన గతంలో జరిగాయని వారు ఆరోపించారు. పట్టణంలో దొంగతనాలను అరికట్టకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పోరాటానికి సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. ఎవరైతే దొంగతనానికి పాల్పడి మహిళ ను గాయపరిచిన కానిస్టేబుల్ పై కఠిన చర్యలు తీసుకొని ఉద్యోగం నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి డోన్ కార్యదర్శి అబ్బాస్ సిపిఐ దొరపల్లె కార్యదర్శి కొండయ్య పాల్గొన్నారు.

# కోర్తి కోటలో దోమల నివారణకు మలాథయన్ పౌడర్ పిచికారి

తనకల్లు, రిపోర్టర్ రవీంద్ర(శుభోదయం న్యూస్):

తనకల్లు మండలం కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల కోర్తి కోట సచివాలయం నందు గల అన్ని పల్లెల్లో మంగదిన్నేపల్లి, తోడెండ్లగట్లపల్లి , కోర్తి కోట లో దోమల నివారణకు ముందస్తుగా మలతీయాన్ పౌడర్ ను పిచికారి చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం లో కదిరి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ రామాంజులు ఆధ్వర్యంలో మలాథియాన్ పౌదర్ను ను ఫోకల్ స్ప్రే ఐఆర్ఎస్ చేయడం జరిగింది .దోమల నివారణకు 15 రోజులు ముందు ఇదే సచివాలయం నందు ఫాగింగ్ చేయడం జరిగినది. కొర్తికోట సచివాలయము లోని అన్ని పల్లెలకు పిచికారి చేయడం జరిగినది .దోమలు పిచ్చికారి చేసిన తర్వాత రెండు నెలలు గోడమీద కూర్చోకుండా వాసనకు ఇంటి లోపల రాకుండా కాపాడుతాదని తెలియజేయడం జరిగింది.ఇంటి లోపల చీకటిగా ఉన్న ప్రాంతంలో,బాత్రూమ్ లో బట్టలు విప్పి వేయడం ద్వారా దోమలు అక్కడ ఆవాసం ఉంటాయని తెలియచేయడం జరిగింది.ఈ మందు పిచికారి చెయ్యడం వలన దోమలు లేకుండా వెళ్ళిపోతాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో సబ్ యూనిట్ ఆఫీసర్ రామాంజులు, ఎం ఎల్ హెచ్ పి రోహిణి,హెల్త్ అసిస్టెంట్లు జి. ముసల రెడ్డి, జి. మోహన్ రెడ్డి, సచివాలయ ఎఎన్ఎం వరలక్ష్మీ, సెక్రెటరీ నౌషాద్, ఆశాలు రెడ్డిశ్వరి ఈశ్వరమ్మ పాల్గొన్నారు.



## సంపాదకీయం

# దారిద్ర్య నిర్మూలనలో పాలకుల నిర్లిప్తత

పేదరిక నిర్మూలన పేరిట ప్రత్యేకంగా ఏటా ఓ రోజును కేటాయించి జరుపుకొంటూనే ఉన్నాం. అదే అక్టోబర్ 17 అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం. 'అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం' ప్రతి ఏటా అక్టోబర్ 17న నిర్వహించ బడుతోంది. ప్రపంచ వ్యాప్తంగా పేదరికంలో మగ్గుతున్న వారి స్థితిగతులను అర్థం చేసుకుని, పేదరిక నిర్మూలన కోసం కృషి చేసేందుకు ఐక్యరాజ్య సమితి 1990 అక్టోబర్ 17న అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం నిర్వహించాలని అధికారికంగా ప్రకటించింది. హింసకు అత్యంత హీనరూపం పేదరికం అనేది మహాత్మాగాంధీ మాట. దారిద్ర్యం ఒక సామాజిక, ఆర్థిక సమస్య. ఇది దీర్ఘకాలిక సామాజిక సమస్యగా ఉంది. సమాజంలో ఒక వర్గం కనీస అవసరాలైన ఆహారం, గృహవసతి, దుస్తులు పొందలేని పరిస్థితిని పేదరికం లేదా దారిద్ర్యం అంటారు. పేదరికంతో బాధపడుతున్న వారిని "పేదలు" అంటారు. పేదలకు ప్రధాన ఆదాయ వనరు ఉపాధి. కాబట్టి, ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. సరైన ఉపాధి అవ కాశాలు లేని ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన కష్టమైన పని. పేదరిక నిర్మూలన, సామాజిక పురోగతి కోసం చేపడుతున్న కార్యక్రమాలకు, పెరుగుతున్న ఆర్థిక అసమానతలు అతిపెద్ద సవాలుగా మారుతున్నాయి'. ప్రజల చేతుల్లో డబ్బు ఉన్నంత మాత్రాన ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందినట్లు కాదు, వారికి విద్య, వైద్యం, రుణ సదుపాయం, మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలి. అవన్నీ లేవంటే సమగ్ర అభివృద్ధి జరగడం లేదని భావించాలి. ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో 2030 నాటికి పేదరికాన్ని నిర్మూలించాలన్నది ఒకటి. కానీ, ఆ గడువు పూర్తయ్యే నాటికి కూడా ప్రపంచ జనాభాలో ఆరు శాతం మంది అంతర్జాతీయ దారిద్ర్య రేఖకు దిగువనే ఉంటారని 2019 జూలైలో ఆ సంస్థ విడుదల చేసిన నివేదిక పేర్కొంది. ప్రస్తుత అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు "పేదలకు బాగానే అందు తున్నాయి. కానీ, నిరుపేదలకు అందడం లేదు". కొందరి గుప్పిట్లోనే సంపద 'దారిద్యానికి అంతం పలికి సంపదను సమానంగా పంపిణీ చేద్దాం' పేరిట ప్రపంచ బ్యాంకు ఇటీవల విడుదల చేసిన నివేదిక ఆసక్తికర అంశాలను వెల్లడించింది.101 దేశాల్లో 23.1 శాతం మంది పేదరికంలో ఉన్నట్లు తేలింది. ఇందులో సగం 18 ఏళ్లలోపువారే. అధ్యయనం జరిపిన దేశాల్లో 17.5 శాతం వయోజనులు పేదరికంలో మగ్గుతుండగా, 33.8 శాతం చిన్నారులు ఆ దురవస్థలో కూరుకుపోయి ఉన్నారు. 1990 నుంచి 2015 వరకు ప్రపంచంలో అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న (రోజుకు 1.90 డాలర్లు (దాదాపు రూ.135) లేదా అంతకంటే తక్కువ ఆదాయం) వారి సంఖ్య 190 కోట్ల నుంచి 73.5 కోట్లకు తగ్గింది. అంటే, 1990లో మొత్తం జనాభాలో 36 శాతం మంది పేదరికంలో ఉంటే, 2015 నాటికి అది 10 శాతానికి తగ్గింది. 2015 నాటికి అసమానతల వల్ల వృద్ధిలో వెనకబాటు, దారిద్ర్య నిర్మూలనలో సానుకూలంగా పెరిగేటట్లు చేయడం తొలి లక్ష్యం, వయసు, లింగం వైకల్యం, జాతి, పుట్టుక, మతం, ఆర్థిక వంటి వైరు ద్యాలతో నిమిత్తం లేకుండా 2030 నాటికి ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ ఆదాయం కనీస అవస రానికి అనుగుణంగా ఉండాలనేది భావన. 2012లో అంతర్జాతీయంగా 90 కోట్ల మంది రోజుకు 1.90 డాలర్ల కంటే తక్కువ కోట్లకు పడిపోయింది. ఈ గణాంకాలు ఎలా ఉన్నా, దుర్భర దారిద్యం ప్రపంచ మానవాళిని దారుణంగా వేధిస్తోంది. 'క్రెడిట్ న్యూస్' నివేదిక ప్రకారం కేవలం ఒక శాతం సంపన్నుల చేతిలో ప్రపంచంలోని సగానికిపైగా సంపద కేంద్రీకృతమై ఉంది. శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన రంగాల్లో మానవ మేధ గగన సీమలను చుంబిస్తున్నా సర్వకాల సర్వావస్థల్లో విస్తరిస్తున్న పేదరి కానికి అడ్డుకట్ట వేయడంలో దారుణ వైఫల్యం వెక్కిరిస్తోంది. నేటికీ లక్షల మంది చిన్నారుల బాల్యం దోపిడికి గురవుతోంది. పేదరికంలో మగ్గుతున్న చిన్నారులు తమ హక్కుల్ని, ఆరోగ్యాన్ని, పోషకాల్ని, విద్యావకాశాలను కోల్పోతున్నారు. ఇవాళ అంతర్జాతీయ దారిద్ర్య నిర్మూలన దినోత్సవం జరుపు కొంటున్నాం. ప్రపంచం నుంచి పేదరికాన్ని తరిమి కొట్టడం సహస్రాబ్ది, సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో కీలకంగా చెప్పుకొన్నారు. కానీ, ఆ లక్ష్యాలు సాకారమయ్యే అవకాశం కనుచూపు మేరలో కనిపించక పోవడమే బాధాకరం. అవమానాల నుంచి, వెలివేతల నుంచి బాధా సర్పదష్టులనూ విముక్తి కలిగించి, అందరి భాగస్వామ్యంతో పేదరికాన్ని పునాదుల నుంచి పరిమార్చడమే నినాదంగా పేదరిక నిర్మూలన దినోత్సవం జరుపుతున్నారు. సర్వత్రా పెనువేగంతో విస్తరిస్తున్న అసమానతలు ఇప్పుడు ప్రపంచానికి అతిపెద్ద సవాలుగా నిలుస్తున్నాయి. దేశాల మధ్య యుద్ధం కాదు, పేదరికంపై సమరం చేయాలని ఆ మధ్య భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపును ఈ నేపథ్యంలోనే అర్థం చేసుకోవాల్సి ఉంది.అందరికీ ఉపాధి కల్పించినట్లయితే పేదరికం, ఆదాయ అసమానతలను తగ్గించవచ్చు. ప్రభుత్వం, నీతి ఆయోగ్ ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించాలి. భారత దేశంలో వ్యవసాయం 50 శాతం శ్రామికులకు జీవనాధారం కల్పిస్తోంది. ఈ రంగం అనుబంధ వృత్తి, వ్యాపారాలు, ఉద్యోగాలను పెద్ద సంఖ్యలో అందించగలదు. 2022 కల్లా రైతుల ఆదాయాలను సమయాల్లోనే కాదు, పంటలు విరగ పండిన సంవత్సరాల్లోనూ రైతులకు అరకొర ధరలైనా దక్కడం లేదు. అన్నదాతల ఆదాయాలు పెరగనంత వరకు పేదరికాన్ని నిర్మూలించలేం. ఇక భారతీయ శ్రామికుల్లో 92 శాతం అసంఘటిత రంగాల్లోనే పని చేస్తున్నారు. వారికి వేతనాలు బహు తక్కువ. పింఛన్ల వంటి సామాజిక భద్రత భృతులేవీ లభించవు. పైగా పని పరిస్థితులు దుర్భరం. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారిపోతున్న దృష్ట్యా సంఘటిత రంగ కార్మికులు సరికొత్త ఉద్యోగాల్లో మహిళల వాటా సైతం పెరగాలి. ఇతర దేశాల్లో 50 నుంచి శాతం మంది మహిళలు ఉద్యోగాలు చేస్తుంటే, భారత దేశంలో వారి సంఖ్య కేవలం 24 శాతం. స్థూలంగా చూస్తే భారత్, చైనాలు రెండింటిలో అసమానత ఒకేరకంగా ఉన్నట్లు కనిపించినా భారతీయ పేదలు కనీస అవసరాలు కూడా తీరని దుస్థితిలో ఉన్నారు. విద్య, వైద్యం, ఇతర సేవలూ సరిగ్గా అందడం లేదు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా... ఏళ్లయినా రైతులకు ఇప్పటికీ గిట్టుబాటు ధరలను అందించ లేక పోవడం విచారకరం. అనావృష్టి పీడిత ప్రతి పౌరుడికి కొంత ఆదాయం అందించడానికి సార్వజన కనీస ఆదాయ పథకం పెట్టాలని ప్రపంచ మంతటా ప్రతిపాదనలు వస్తున్నాయి. ఈ పథకాన్ని మొదట వృద్ధుల సంక్షేమం కోసం అమలు చేయవచ్చు. దేశ జనాభాలో ఎనిమిది శాతంగా ఉన్న వృద్ధులకు దీనివల్ల ఎంతో ఊరట కలుగుతుంది. తర వాత మిగతా లబ్ధిదారులకు క్రమంగా ఈ పథకాన్ని వర్తింప జేయవచ్చు. అనారోగ్యం ఉపాధి కోల్పోవడం, పంట నష్టం వంటి అనూహ్య విపత్తులతో అతలా కుతలమయ్యే పేదలకు కనీసాదాయ పథకం ఎంతో కొంత ఆసరా ఇస్తుంది. అదే సమయంలో పేదలకు సరైన ఉపాధి కల్పించడం ఎంతో ముఖ్యం.

# నాగిశెట్టిపల్లె గ్రామ పంచాయతీలో భూ ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలి

**సిపిఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్**

బ్రహ్మంగారిమఠం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):



బ్రహ్మంగారిమఠం మండలంలోని నాగిశెట్టిపల్లి గ్రామపంచాయతీలో ప్రభుత్వ భూములను ఆక్రమించి అమ్మి సొమ్ము చేసుకుంటున్న భూ అక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బి. మఠం మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక నాగశెట్టిపల్లె రెవెన్యూ పొలము జాతీయ రహదారి పక్కన ఆక్రమణకు గురైన భూమిని సీపీఐ బృందం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ బ్రహ్మంగారి మఠం మండలంలోని నాగిశెట్టిపల్లి గ్రామపంచాయతీ నందు జాతీయ రహదారి పక్కన సర్వేనెంబర్ 43 నందు కొంతమంది భూ కబ్జాదారులు ప్రభుత్వ భూమికి దొంగ రికార్డులు సృష్టించి భూఆక్రమణలు చేసి ప్లాట్లు వేసి అమ్ముకుంటున్నారని ఆయన అన్నారు. భూఆక్రమణ చేసిన కబ్జాదారులకు రెవెన్యూ కార్యాలయం నుండి పలుకుబడి ఉండడంతో దొంగ రికార్డులు, దొంగ ఆన్లైన్లు చేసుకొని విచ్చలవిడిగా భూకబ్జాలకు పాల్పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. సర్వేనెంబర్ 41 నుండి కల్వర్టునుండి వంకనీరు వస్తాయని ఆ వంక ద్వారా సర్వేనెంబర్ 43 నందు నీరు నిల్వ ఉంచేందుకు ఆర్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో చెక్ డ్యాము ను నిర్మించడం జరిగింది. భూ కబ్జాదారులు చెక్ డ్యామును సైతం పగలగొట్టి మొత్తం మట్టి తోలి ప్లాట్లు వేసి అమ్మి సొమ్ము చేసుకునేందుకు కబ్జాకు పాల్పడుతున్నారు. రెవెన్యూ అధికారులు సర్వేనెంబర్ 43 మరియు 424 నందు ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా నాగశెట్టి పల్లె గ్రామపంచాయతీలో వంక పోరంబోకు భూములు మరియు ప్రభుత్వ భూములు వందల ఎకరాలు కబ్జాకు గురయ్యాయని జాతీయ రహదారి రావడంతో ఆక్రమణలు ఎక్కువయ్యాయని వెంటనే రెవెన్యూ అధికారులు ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ మధ్యకాలంలో బద్వేలు నియోజకవర్గంలో కబ్జాకు గురైన భూములలో ఆర్డిఓ గారు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నారని, బ్రహ్మంగారిమఠం మండలంలో కూడా అన్ని గ్రామ పంచాయతీల్లో దాదాపు 1500 ఎకరాల పైబడి కబ్జాకు గురైందని ప్రభుత్వ భూములను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అదేవిధంగా సోమిరెడ్డి పల్లె గ్రామపంచాయతీలోనూ చీటీపై భూముల్లో ఏళ్ల తరబడి సమస్య పరిష్కారం కాలేదని ఇప్పుడైనా ఆర్డీవో గారు చొరవ చేసి చీటీపై భూముల్లో హక్కుదారులైన దళితులకు భూములు పంచి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శిలు సోమిరెడ్డి పల్లె నారాయణ, చేజర్ల రవి, నాయకులు నాగిపోగు రాజన్న, ఏఐవైఎఫ్ ఏరియా నాయకులు సుజన్ కుమార్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే థామస్ క్షమాపణ చెప్పాలి

**రాష్ట్ర మహిళ విభాగ జోనల్ ప్రెసిడెంట్ గంగసాని లక్ష్మీ**

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో ఎక్కడ చూసిన కల్తీ మద్యంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతు ఎంతోమంది ఆడవారి పసుపు కుంకుమలు పోగొట్టుకుంటున్నారు దీనికి నిరసనగా రాష్ట్రంలో వైయస్సార్సీపి పార్టీ మహిళలందరూ ప్రతి నియోజకవర్గంలో ధర్నాలకు చేయడం దీన్ని జీర్ణించుకోలేని కుటమి ఎమ్మెల్యే గంగాధర్ నెల్లూరు వి ఎం థామస్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా అయినటువంటి కృపా లక్ష్మీ తీవ్రమైన పదజాలంతో వారి వస్త్రాలపై వ్యంగ్యంగా హేళన చేసినటువంటి ఎమ్మెల్యే థామస్ వెంటనే క్షమాపణ చెప్పాలి లేని ఎడల తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది థామస్ గారు ఒక విషయం గుర్తుపెట్టుకోవాలి భూమిని భారతదేశాని ని ఒక స్త్రీగా వర్ణించడం మన సంప్రదాయం మనదేశంలో స్త్రీని ఎంతో గౌరవించేటటువంటి ఈ సమాజంలో ఉండి కూడా ఒక మహిళను ఈ విధంగా కించపరిచే విధంగా మాట్లాడడం అనేది సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉంది మీ ఇంట్లో కూడా మహిళలు ఉన్నారు అనే విషయం గుర్తు పెట్టుకొని మాట్లాడితే చాలా మంచిది ఇకనైనా మీ యొక్క తీరు మార్చుకోకపోతే రాబోయే కాలంలో ప్రజలే మీకు తగిన బుద్ధి చెపుతారు గుర్తుంచుకో అని శాసనసభ్యులు థామస్ ని తీవ్రంగా విమర్శించిన రాష్ట్ర మహిళా విభాగం జోనల్ ప్రెసిడెంట్ శ్రీమతి గంగసాని లక్ష్మీ .

# కరెంట్ షాక్కు గురై మరణించిన వ్యక్తి కుటుంబానికి ఐదు లక్షల చెక్కు





**అందజేసిన కె డి సి సి బ్యాంక్ చైర్మన్ డి విష్ణువర్ధన్ రెడ్డి**

కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం (శుభోదయం న్యూస్):

కోడుమూరు నియోజకవర్గం కర్నూలు మండలం మునగాలపాడు గ్రామానికి చెందిన కార్యకర్త అర్జున్ కర్నూలు లో జరిగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి మీటింగ్ కు గ్రామానికి చెందిన కార్యకర్తలతో పాల్గొన్నారు సభా ప్రాంగణం దగ్గర కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు మరి ముగ్గురి కి గాయాలయ్యాయి విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కేడీసీసీ బ్యాంకు చైర్మన్ డి విష్ణువర్ధన్ రెడ్డి వెంటనే సభ నుంచి బయట కు వచ్చి వెంటనే హాస్పిటల్ దగ్గరకు వెళ్లి తన సొంత నిధులు (5లక్షల )రూపాయలు చెక్ అందజేశారు ,అలాగే ఈ రోజు మట్టి ఖర్చులకు (20) వేల రూపాయలు నగదు అందజేశారు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని వారు తెలిపారు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదారర్చారు విషయం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసికెళ్లి అర్జున్ కుటుంబాన్ని ఆదుకుంటామని డి విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు.

# నరసన్న పల్లె యానిమేటర్ మీటింగ్‌పై ఎస్సీ డ్వాక్రా మహిళల ఆగ్రహం

బ్రహ్మంగారిమఠం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):




బ్రహ్మంగారి మఠం మండల పరిధిలోని నరసన్న పల్లె గ్రామంలో వెలుగు ఏపీఎం ఆధ్వర్యంలో యానిమేటర్ మీటింగ్ నిర్వహించిన తీరుపై ఎస్సీ డ్వాక్రా మహిళలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. యానిమేటర్ పదవిని ఇప్పటి వరకు ఎస్సీ వర్గానికి చెందినవారే నిర్వహిస్తూ వచ్చారని, ఇటీవల ఆ పదవీదారుడు విరమణ చేసిన నేపథ్యంలో ఆ పోస్టును మళ్లీ ఎస్సీ అభ్యర్థికే ఇవ్వాలని వారు కోరారు. అయితే, ఆ అంశంపై ఎస్సీలను సంప్రదించకుండా, సమాచారం ఇవ్వకుండా, అధికారులు, నాయకులు ముందస్తుగా నిర్ణయాలు తీసుకుంటూ మీటింగ్ నిర్వహించడం తమ హక్కులను కించపరిచే చర్యగా అభివర్ణించారు. "స్వయం సహాయక సంఘాలు ఏర్పడినప్పటి నుండి ఎస్సీలకే ప్రాధాన్యత ఇచ్చారు. ఎస్సీ అభ్యర్థులు అర్హులుండగా ఇతర వర్గాలకు అవకాశం కల్పించడం అన్యాయం. ఇలా చేయడం సమానత్వ సూత్రానికి విరుద్ధం" అని నరసన్న పల్లె డ్వాక్రా మహిళలు మండిపడ్డారు. గ్రామస్థాయి సమావేశాలు కూడా సక్రమ సమాచారం ఇచ్చి నిర్వహించాలి గానీ, ఒక వర్గాన్ని పక్కనబెట్టే విధంగా మీటింగ్‌లు పెట్టడం ప్రజాస్వామ్య పద్ధతి కాదని వారు వ్యాఖ్యానించారు. ఈ విషయంపై వెంటనే ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# కోడి పాయే లచ్చన్నది షార్ట్ ఫిల్మ్ పోస్టర్‌ను ఆవిష్కరించిన శ్రీ విరజానంద స్వామి

బ్రహ్మంగారిమఠం, శివారెడ్డి రిపోర్టర్ (శుభోదయం న్యూస్):

బ్రహ్మంగారిమఠం మండలం తోట్లపల్లె యువకుల ఆధ్వర్యంలో బుజ్జలయ్య ప్రెజెంట్స్ వారి ఆధ్వర్యంలో కోడి పాయే లచ్చన్నది షార్ట్ ఫిల్మ్ వాల్ పోస్టర్‌ను గురువారం నాడు ఆవిష్కరించారు. ఈ చిత్రాని కె.జీవన్ కుమార్ దర్శకత్వంలో స్వయంగా రూపొందించారు. ఈ క్రమంలో బుజ్జలయ్య ప్రెజెంట్స్ వారి కోడి పాయే లచ్చన్నది షార్ట్ ఫిల్మ్ చిత్ర వాల్ పోస్టర్ ను శ్రీ అచలానంద ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ విరజానంద స్వాముల వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ క్రమంలో చిత్రానికి సంబంధించిన నిర్వాహకులు తోటపల్లె యువకులను, తారాగణం, సాంకేతిక నిపుణులను ఆయన ఆశీర్వాదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ షార్ట్ ఫిల్మ్ ను త్వరలో దీపావళి సందర్భంగా తోట్లపల్లె టాలెంట్స్ అనే యూట్యూబ్ ఛానెల్ లో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం, నిర్వాహకులు తెలిపారు. ఈ సినిమా ట్రైలర్ సోషల్ మీడియాలో భారీ స్పందన వచ్చిందన్నారు.ఈ క్రమంలో కోడిపాయే లచ్చన్నది షార్ట్ ఫిల్మ్ చిత్రాన్ని తెరకెక్కించిన తోట్లపల్లె యువకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో నటులు హరి, శ్రీకాంత్, సుభాష్,సురేంద్ర, భాగ్య రాజు,సందీప్, అనిల్,బాల బ్రహ్మయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.




## యోగి వేమన విశ్వవిద్యాలయం నూతన వైస్ ఛాన్సలర్ని కలిసిన ఎస్ఎఫ్ఐ నాయకులు.

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి( శుభోదయం న్యూస్ ):




కడప జిల్లాలోని యోగి వేమన విశ్వవిద్యాలయం కి నూతనంగా వచ్చిన వైస్ ఛాన్సలర్ బెల్లంకొండ రాజశేఖర్ గారిని గురువారం ఎస్ఎఫ్ఐ నాయకులు కలవడం జరిగింది.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..**

యూనివర్సిటీ పరిధిలో ఉన్న కళాశాలలను అభివృద్ధి చేయాలని అదేవిధంగా యూనివర్సిటీలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా చూడాలని వారు అన్నారు. రాష్ట్రంలోనే అభివృద్ధి చెందిన యూనివర్సిటీ స్థానాలలో యోగి వేమన విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేసే విధంగా కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు, నగర నాయకులు అఖిలేష్,నవీన్, దిలీప్, నాని తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ విద్యుత్ ట్రాన్స్ఫారాలను తొలగించాలని ఏఈకి వినతిపత్రం అందజేసిన చాపాటి నారాయణరెడ్డి

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):



కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండలంలో రంగసముద్రం పంచాయతీలో సగిలే నది ఒడ్డున 40 విద్యుత్ ట్రాన్స్ఫారాలు ఎటువంటి సర్వీసులు పొందకుండా ఉన్నాయని రైతు చాపాడు నారాయణరెడ్డి ఆరోపించారు. వీటిని తొలగించకుండా తనని ఇబ్బందులకు గురి చేయడం సరికాదని ఆవేద వ్యక్తం చేశారు. తన పొలంలో ఉన్న ట్రాన్స్ఫారాన్ని మూడు రోజుల్లో తొలగించాలని ఎలక్ట్రిషన్ వారు ఆదేశాలు ఇచ్చి ఉన్నారు. అయితే మిగతా అక్రమ ట్రాన్స్ఫారాలన్నీ తొలగించాలని ఏఈ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది...

## యర్రగొండపాలెం లో జీఎస్టీ పై ర్యాలీ నిర్వహించిన తెలుగుదేశం పార్టీ నాయకులు

ఎర్రగొండపాలెం మండల, రిపోర్టర్ నారాయణ (శుభోదయం న్యూస్):




యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాలతోప్రకాశం జిల్లా యర్రగొండపాలెం లో జీఎస్టీ పై తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆర్టీవో అధికారులు ర్యాలీ నిర్వహించారు.. జీఎస్టీ పై కేంద్ర ప్రభుత్వం చేపట్టిన విధానం పై ప్రజలకు మేలు జరగడం హర్షనీయమని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు.. బంగ్లా వద్ద నుండి అంబేద్కర్ విగ్రహం సెంటర్ వరకు ఈ ర్యాలీ నిర్వహించారు.. కార్యక్రమం లో యర్రగొండపాలెం చైర్మన్ చేకూరి సుబ్బారావు, యర్రగొండపాలెం మాజీ సర్పంచ్ కంచర్ల సత్యనారాయణ గౌడ్, సీనియర్ నాయకులు చిట్యాల వెంగళ రెడ్డి, యర్రగొండపాలెం క్లస్టర్ ఇంచార్జ్ షేక్ మస్తాన్ వలి, కాశికుంట సర్పంచ్ మంత్రునాయక్, నక్కా రాముడు. యర్రగొండపాలెం పట్టణ టిడిపి అధ్యక్షులు పెరుమాళ్ల మల్లికార్జున, దొంతా వెంకట్రావు గౌడ్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## భూతలపల్లి వరలక్ష్మీ దశధినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న కదిరి బాబురావు

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):



కనిగిరి పట్టణానికి చెందిన మాజీ శాసనసభ్యులు భూతలపల్లి రామసుబ్బారెడ్డి కోడలు భూతలపల్లి వరలక్ష్మి దశదినకర్మ కార్యక్రమం గురువారం కనిగిరిలో జరిగింది.ఈ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు పాల్గొని వరలక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం మాజీ ఎమ్మెల్యే జంకె వెంకట రెడ్డి గారు,వైసీపీ రాష్ట్ర రైతు అధ్యక్షుడు వైయం ప్రసాద్ రెడ్డి గారు, మాజీ కౌన్సిలర్ షేక్ ఫయాజ్,ముత్యాల ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరి నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, క్రిస్టియన్ మైనార్టీల అవగాహన సదస్సు

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):



కనిగిరి నియోజకవర్గంలోని పామూరులో వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, క్రిస్టియన్ మైనార్టీల అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కటికల వెంకటరత్నం, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గూడూరి అనిల్ బాబు, మండల పార్టీ అధ్యక్షుడు రంగసాని హుస్సేన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని వైసీపీ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిందని అన్నారు. కనిగిరి నియోజకవర్గం అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ను రాబోయే ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కార్యదర్శి గట్ల విజయభాస్కర్ రెడ్డి, జిల్లా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ గోవిందయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీరామ్ శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ గంధం యేసు రత్నం, మండల నాయకులు తాతపూడి రాము, షేక్ చాంద్ బాషా, ఇండ్ల నందకిషోర్, పాలేటి ప్రేమ్ కుమార్, ఎండ్లూరి సాల్మన్, శ్రీమతి సవరం రత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామంతో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చు

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలంలో వ్యాయమంతో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. స్థానిక రోటరీ క్లబ్ కల్పవృక్ష వృద్ధాశ్రమంలో వృద్ధులకు ప్రత్యేకంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు మాదేటి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వ్యాయామ పరికరాలను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధుల మానసిక ఉల్లాసానికి పరికరాలు ఎంతో ఉపయోగపడతాయని, వ్యాయామం చేయడం వలన ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని ఆయన పలు సూచనలను వృద్ధులకు సూచించి, వృద్ధులకు పండ్లను పంపిణీ చేసి, మామిడి మొక్కను నాటడం జరిగింది. అనంతరం సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహనికి విద్యార్థుల సౌకర్యార్థం ఐదు సీలింగ్ ఫ్యాన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ శర్మ,రామచంద్రరావు, దారం సత్తిరాజు, చోడి పిండి సుబ్రహ్మణ్యం, గిద్దె మోహన్ రావు, మజ్జి సూరిబాబు, బోనగిరి పాపారావు, యాతం సత్యనారాయణ, మాదేటి అప్పలరాజు, మాటూరి రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి కుమారుడుని ఆశీర్వదించిన. కదిరి పార్థసారథి

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):



సిఎస్ పురం గ్రామానికి చెందిన యార్ల వెంకట నారాయణ గారి కుమారుడు యార్ల నరేంద్ర వివాహం సందర్భంగా గురువారం కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి వారి నివాస గృహనికి వెళ్ళి నరేంద్ర ను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.

## జింక్ ఆహార పదార్థాల భుజించకండి సూపర్వైజర్ పద్మావతి

గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు(శుభోదయం న్యూస్):



తల్లులు తమ పిల్లలకు జింక్ ఉండే ఆహార పదార్థాలను ఇవ్వకూడదని సహజ ఆహార పదార్థాలైన జొన్నలు గోధుమలు, బార్లీ వంటివి పిల్లలకు ఇవ్వాలని అంగన్వాడి సూపర్వైజర్ పద్మావతి సూచించారు గురువారం మస్తాన్పేట 2 అంగన్వాడి కేంద్రంలో పోషణ వారోత్సవాలు ముగింపు సందర్భంగా చిన్నారుల తల్లులతో సమావేశం జరిగింది ఈ సందర్భంగా పలు విషయాలపై సూపర్ పద్మావతి మాట్లాడారు

# ఘనంగా కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు





పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):

విద్యార్థులు తమ జీవన ప్రగతిని ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి అన్నారు. గురువారం కళాశాల ఆవరణంలోని మినీ ఆడిటోరియంలో జరిగిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ముఖ్యఅతిథిగా కదిరి పార్థసారథి పాల్గొని వ్యవసాయ బీఎస్సీ కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు డిగ్రీ పట్టాలు అందజేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ విద్యార్థులు డిగ్రీ తరువాత పోస్ట్ గ్రాడ్యుయేట్ మరియు వ్యవసాయ రంగాలకు చెందిన కోర్సులు చదివి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.అదేవిదంగా ప్రస్తుతం వ్యవసాయ కోర్సులు చదువుతున్న విద్యార్థులు డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థాయిలో రాణించాలని తెలిపారు.కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్ మాట్లాడుతూ ఉద్యోగాల పరంగా ప్రభుత్వ ఉద్యోగాల మీద ఆధారపడకుండా ప్రైవేటు రంగంలో కూడా ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని వాటిని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎస్ పురం మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ రాజాల కొండారెడ్డి, వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్,కనిగిరి కెనరా బ్యాంకు సీనియర్ మేనేజర్ వి సుదీప్ ప్రశాంత్ గారు,మేనేజర్ కె.విజయలక్ష్మి గారు,మాజీ ఎంపిటిసి లు మునగల నారాయణ రెడ్డి మూరం కాశిరెడ్డి,ఉప సర్పంచ్ టి బాబురావు,కొట్టే శ్రీను,నున్నా నారాయణ టిలక్ష్మీ నారాయణ కె వి యన్ ఎల్ ప్లస్ కళాశాల ఛైర్మెన్ మూరం మస్తాన్ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు బి.ప్రసాదు ఉపాధ్యాయులు, కొట్టే అంకయ్య,సుంకరి అంజనాద్రి వ్యవసాయ కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భూముల సమస్యలు పరిష్కారం కోసం రైతుల ఐక్యం కావాలి

**రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు.**

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):



ఎన్నో సంవత్సరాల నుండి భూముల సమస్యలు పరిష్కారం కాలేదని పరిష్కారం కోసం రైతులు ఐక్యం కావాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు పిలుపునిచ్చారు. గురువారం రైతు సంఘం మండల కమిటీ పప్పువెంకోబ్ రావు మీటింగ్ హాల్లో యం ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ పామూరు మండలంలో ఎన్నో సంవత్సరం నుండి చుక్కల భూమి సమస్యతో రైతులు బాధపడుతున్న పాలకులకు, అధికారులకు పట్టడం లేదని ఆరోపించారు. ఏ ప్రభుత్వం వచ్చిన రైతులు వెన్నెముక లాంటి వారిని బహిరంగ సభలో మాట్లాడుతున్న వాస్తవానికి ప్రభుత్వం నుండి రాజకీయ నాయకుల నుండి ఎలాంటి సహాయం అందడం లేదని ఆరోపించారు. రైతుల బాధలు పాలకులకు పట్టడం లేదని ఆరోపించారు. ఆన్ లైన్ పేర్లు తో రైతులు కార్యాల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. సమస్యలు పరిష్కారం కావాలంటే రైతు సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు తప్పవని అన్నారు. ఈనెల 22 వ తేదీన పామూరు మండలంలో రైతు సంఘం విస్తృత సమావేశం జరుగుతుందని రైతులందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఎస్పురం మండలం కార్యదర్శి ఈసా వెంకటేశ్వర్లు, చిన్న కొండయ్య, వై జయరావు, కొండయ్య, పాల్గొన్నారు.

# తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు చిత్ర పటానికి నివాళులు అర్పించిన ఆకుపాటి వెంకటేష్.





పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):

అన్యాయంగా చంపబడిన కాపు యువకుడు తిరుమలశెట్టి నాయుడు గారికి మద్దత్తుగా కందుకూరు డీఎస్పీ కార్యాలయం లో డీఎస్పీ కలిసి ముద్దాయి కి శిక్ష పడేలా చూడాలని కోరిన రాష్ట్ర, జిల్లా కాపు నాయకులతో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ మరియు కాపు నాయకులు తదుపరి తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు ఇంటి వద్ద ఘనంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాపు నాయకులు ఆమంచి స్వాములు ఏలూరి ప్రసాద్ రాయల్ పీపుల్ ఫ్రంట్ రెడ్డి శేఖర్ రాయల్,అమ్మ శ్రీనివాస్, బెల్లం కొండ విజయ లక్ష్మి కాప్స్ రాక్ జిల్లా నాయకులు కొంకల రాంమోహన్ ఆర్.వంశీ కళ్యాణ్ భాయ్ , వంశీ, యం.వివేక్ వెంగళశెట్టి బాబూరావు, చలివేంద్ర సుబ్బారావు, ఇండ్ల నరసింహ రావు, కంట కోటయ్య, గోసుల సురేంద్ర, నక్క రమేష్ , నరసింహ రావు రాష్ట్ర నలుమూల నుంచి కాపు నాయకులు పాల్గొన్నారు.

# అప్పు తిరిగి ఇవ్వలేదని మహిళ ఆత్మహత్య

సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి అనిల్ (శుభోదయం న్యూస్):

జహీరాబాద్ లోని అల్లిపూర్ శేరి నగర్ కాలనీకి చెందిన రాజు, స్వప్న (34) దంపతులు అవసరాల కోసం బంగారం పై నాలుగు లక్షల రూపాయలు తీసుకున్న రాజు, తిరిగి డబ్బులను బ్యాంకులో కట్టమని భార్యకు ఇచ్చాడు. అయితే ఆ డబ్బులను ఆమె కోహిర్ మండలం గురుజువాడకు చెందిన శంకర్ కు అప్పుగా ఇచ్చింది. కొంతకాలంగా ఆ డబ్బులను తిరిగి ఇవ్వాలని అడిగితే శంకర్ మొండికేశాడు. దీంతో భర్తకు ఏం చెప్పాలో తెలియక మానసిక వేదనకు గురైన స్వప్న ఇంట్లో ఉరేసుకుంది. ఈ మేరకు జహీరాబాద్ ఎస్ఐ కేసు దర్యాప్తు చేశారు.



# ఘనంగా సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం

ఏలూరు జిల్లా, ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్):

ఏలూరు జిల్లా చింతలపూడి మార్కెట్‌యార్డ్‌లో రవాణా శాఖ అధికారులు మరియు జీఎస్టీ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో చింతలపూడి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు తాటి అప్పారావు మరియు ఇతర నాయకులతో పాటు,ఆటో యూనియన్ వారు ట్రక్కు ఆటో అసోసియేషన్ వారు స్థానిక టూ వీలర్ షోరూమ్ డీలర్లు, బజాజ్ ఆటో డీలర్లు, ఆటో డ్రైవర్లు, ట్యాక్సీ డ్రైవర్లు పాల్గొని ఉత్సాహంగా భాగస్వామ్యం చేశారు. స్థానిక వ్యాపారులు, డ్రైవర్లు, రవాణా రంగ ప్రతినిధులు ఈ కార్యక్రమానికి విశేష స్పందన చూపారు. చింతలపూడి మార్కెట్ యార్డ్ నుంచి ఫైర్ స్టేషన్ వరకు జీఎస్టీ అవగాహన ర్యాలీ నిర్వహించారు రవాణా మరియు లాజిస్టిక్స్ రంగానికి కొత్త ఊపు ం జీఎస్టీ 2.0 సంస్కరణలతో భారీ లాభాలు దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణలు రవాణా మరియు లాజిస్టిక్స్ రంగానికి పెద్ద ఊతాన్ని అందిస్తున్నాయి. ప్రభుత్వం ప్రకటించిన తాజా పన్ను సవరణలతో వ్యాపార నిర్వహణ సులభమవడం తో పాటు, ఖర్చులు తగ్గి సేవల వేగం పెరగనున్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు. జీఎస్టీ 2.0 కింద పన్ను రేట్లు గణనీయంగా



తగ్గడం వల్ల వ్యాపారులకు తక్కువ ఖర్చుతో సేవలు అందించే అవకాశం ఏర్పడింది. ముఖ్యంగా సరకు రవాణా వాహనాలు, బస్సులు, ఇన్సూరెన్స్, రైలు/మల్టీ మోడల్ రవాణా రంగాలలో సుమారు 7% నుండి 10% వరకు పొదుపు సాధ్యమవుతోంది. బస్సులు మరియు మినీ బస్సులు ఇవి కూడా 28% నుండి 18%కి తగ్గి 10% వరకు లాభం. జీఎస్టీ 2.0లో గటా సేవలు అందించే సంస్థలు 18% జీఎస్టీ రేటుతో పూర్తి ఐటీసీ క్లెయిమ్ చేసుకునే అవకాశం పొందుతున్నాయి. దీని ద్వారా వాహనాలు, విడిభాగాలు మరియు ఇతర వ్యాపార కొనుగోళ్లపై కూడా ఐటీసీ లభిస్తుంది. కొత్త సంస్కరణలతో పన్ను రేట్ల హేతుబద్ధీకరణ, మెరుగైన ఐటీసీ లభ్యత, మరియు ఖర్చుల తగ్గుదల ద్వారా లాజిస్టిక్స్ రంగంలో పోటీతత్వం మరింత పెరిగి, రవాణా రంగం వేగంగా అభివృద్ధి చెందుతుందని వ్యాపార వర్గాలు పేర్కొన్నాయి

# చింతలపూడి పోలీసు వారి ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమం

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):

ఏలూరు జిల్లా చింతల పూడి ఇన్స్పెక్టర్ శ్రీ క్రాంతి కుమార్ ఎస్ఐ సతీష్ వారి ఆధ్వర్యంలో చింతలపూడి మండలం ఊట సముద్రం గ్రామంలో పోలీస్ ఆధ్వర్యంలో 'పల్లె నిద్ర' కార్యక్రమం ను నిర్వహించి సదరు కార్యక్రమములో గ్రామస్తులకు సైబర్, మత్తు పదార్థాలపై అవగాహన నిర్వహిం చారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గ్రామస్తులతో నేరుగా మాట్లాడిన ఇన్స్పెక్టర్ ,ఎస్ఐ సతీష్ గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాల నివారణపై కీలక సూచనలు చేశారు. గ్రామాలలో ప్రజలు ఎటు వంటి గొడవలు లేకుండా గ్రామస్తులందరూ సామరస్యంగా ప్రజా జీవితాన్ని కొనసాగించాలని ఇన్స్పెక్టర్ కోరారు. చిన్న చిన్న సమస్యలను గ్రామస్థాయిలోనే వెంటనే పరిష్కరించుకోవాలని, పరిష్కారానికి అనువుగా లేని తీవ్రమైన విషయాలను పోలీస్ వారి దృష్టికి తీసుకువస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రస్తుత సమాజంలో సోషల్ మీడియా మాధ్యమాలను ప్రతి ఒక్కరూ విరివిగా వినియోగిస్తున్నారని, దీన్ని ఆసరాగా చేసుకొని సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసగిస్తున్నారని హెచ్చరించారు. లోన్లు, ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ వచ్చే నకిలీ ప్రకటనలు, కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి. సైబర్ నేరాలకు గురైన వెంటనే, ఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ నేరాల హెల్ప్‌లైన్ నంబర్ 1930 కి ఫోన్ చేయాలి. మత్తు పదార్థాల నివారణ (డ్రగ్స్) ప్రజల ఆరోగ్యానికి



హానికరమైన మత్తుపదార్థాల వినియోగం వలన కలిగే అనర్థాల గురించి వివరించారు. ఎవరైనా మత్తు పదార్థాలు కలిగి ఉన్నా, లేదా అమ్ముతున్నా, ఆ వివరాలను వెంటనే 1972 నెంబర్ కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దీపావళి బాణ సంచా నిబంధనలు రానున్న దీపావళి పండుగ నేపథ్యంలో, ఎవరైనా బాణసంచా (ఫైర్ క్రాకర్స్) అక్రమంగా తయారు చేసినా లేదా నిల్వ చేసినా తప్పనిసరిగా ప్రభుత్వం వారి యొక్క అనుమతులు కలిగి ఉండాలని స్పష్టం చేశారు. అక్రమంగా నిలువ చేసినా, అమ్మకాలు జరిపినా వారి వివరాలను డయల్ 112 కు గానీ లేదా దగ్గరలోని పోలీస్ స్టేషన్‌కు గానీ సమాచారం అందించాలని కోరారు. పల్లె సీమలలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండే విధంగా ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగం ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని అధికారులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, చింతలపూడి సర్కిల్ ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని చింతలపూడి ఇన్స్పెక్టర్ తెలియ చేసినారు

# ఎస్సీ కార్పొరేషన్ ద్వారా తీసుకున్న బకాయిలు వెంటనే చెల్లించాలి

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్):

ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లోన్ తీసుకున్నా వారు బకాయిలు కట్టాలని, ఏలూరు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈ డి ముక్కంటి అన్నారు చింతలపూడి మండలంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వివిధ విభాగాలలో రుణాలు తీసుకొని బకాయిలు చెల్లించిన వారితో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2015–16 2016–17–18 సంవత్సరాలలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా జిల్లాలో 581 మందికి లోన్ ఇవ్వటం జరిగిందని, 15 కోట్ల 23 లక్షలు బకాయిలు బకాయిలు ఉన్నాయని, తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ ఎండి మరియు ఈసీ ఆదేశాల మేరకు అన్ని ఎస్సీ కార్పొరేషన్ లకు టార్గెట్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా ఏలూరు జిల్లాకు టార్గెట్ కేటాయించారాని అందులో భాగంగా ప్రతి నెల 63 లక్షలు 46 వేల రూపాయలు టార్గెట్ వసూలు చేయాలని తెలిపారు. అందులో భాగంగా చింతలపూడి మండలంలో 13 కార్లకి 83 లక్షలు 16 వేల రూపాయలు బకాయిలు పెండింగ్లో ఉన్నట్లు తెలిపారు. అలాగే, అలాగే సెల్ఫ్ ఎంప్లాయి స్కీమ్ కింద 38 మందికి ఇచ్చారని, 51 లక్షల 98 వేలు రూపాయలు పెండింగ్లో ఉన్నట్లు తెలిపారు. ఈ బకాయిలు వసూలు చేయడానికి చింతల పూడి మండలం తిరుగు తున్నామని, చిత్రపురి మండలం కాకుండా అన్ని మండలాల్లో తిరుగుతామని, తెలిపారు. ఈ బకాయిలు కడితే కొత్తవారికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లోన్ ఇవ్వడానికి అవకాశం ఉంటుందని, తెలిపారు. చింతలపూడి తహసిల్దార్ చింతలపూడి ఎంపీడీవో చింతలపూడి నగర పంచాయతీ కమిషనర్



ద్వారా ఎస్సీ కార్పొరేషన్ లోన్లు తీసుకున్న వారిని, కార్యానికి, కార్యాలయానికి పిలిపించి, వారి ద్వారా డిక్లరేషన్ తీసుకొని, ఎన్ని వాయిదాలు ద్వారా కడతారో, వారి వద్ద నుండి తీసుకున్నట్లు తెలిపారు. చిత్రపురి మండలంలో ఇంకా ఎవరైనా ఎస్సి కార్పొరేషన్ బకాయిలు కట్టవలసిన వారు త్వరగా కట్టాలని తెలిపారు. బకాయిలు కట్టేవారు ఎస్సీ కార్పొరేషన్ సిబ్బందిని లేదా నేరుగా నన్ను కలిసి సంప్రదించవచ్చు అని తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ బకాయిలు త్వరగా క్లియర్ చేసుకోవాలని తెలిపారు. బకాయిలు ఉండడం వలన ఎస్సీ కార్పొరేషన్ లోను కూడా కొంచెం కష్టంగా ఉందని, భావితరాలకు రాబోయే తరాలకు, ఇబ్బందిగా ఉంటుందని, ప్రతి ఒక్కరు ఎస్సి కార్పొరేషన్ బకాయిలు త్వరగా కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలోని పలు సమస్యలను పరిష్కరించండి

గుంతకల్లు ప్రతినిధి, పల్లె రామాంజనేయులు(శుభోదయం న్యూస్):



పట్టణంలో మైనార్టీ స్కూల్ ను అలాగే వివిధ సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఆలమ్ నవాజ్ ఫిరోజ్ అలీ ఖాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో గురువారం స్థానిక మున్సిపల్ ఆఫీస్ ముందు మూడవ రోజు సామూహిక నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఆలం నమాజ్, ఫిరోజ్ అలీ ఖాన్ హాజరై కాంగ్రెస్ పార్టీ జిల్లా తరఫున పూర్తి మద్దతు ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలో స్థానిక సమస్యలను మైనార్టీ స్కూలును వెంటనే పరిష్కరించాలని అన్నారు. బళ్ళారి రోడ్డు ఫ్లైఓవర్ బ్రిడ్జి, కసాపురం రోడ్లో ఫ్లైఓవర్ బ్రిడ్జి, గుత్తి గుంతకల్ జాతీయ రహదారి రోడ్లను ఉరవకొండ ఆలూరు రోడ్లను రిపేర్ చేయాలని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తామని చెప్పుకుంటున్నారు తప్ప ఏమీ చేయడం లేదని అన్నారు. పట్టణంలో బీరప్ప సర్కిల్ నుంచి బళ్లారి రోడ్లు మోకాలి లోతు వరకు రోడ్లు గుంతలుగా మారాయిని అన్నారు. వీటిని వెంటనే ప్రజాప్రతినిధులు అధికారులు వీటి పై చర్యలు తీసుకోని పరిష్కరించాలని ప్రభుత్వం నీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాజా గరీబ్ నవాజ్ కమిటీ చైర్మన్ అబ్దుల్ మాలిక్ సబ్, కాంగ్రెస్ డిసిస్ జనరల్ సెక్రెటరీ నబి రసూల్, తదితరు నాయకులు పాల్గొన్నారు.

## కూలీలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించిన సూపర్వైజర్ పుష్ప

గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు(శుభోదయం న్యూస్):



వ్యవసాయ కూలీలకు పౌష్టికాహారం పై అంగన్వాడీ సూపర్వైజర్ పుష్ప గురువారం అవగాహన కల్పించారు పోషణ మహా ఉత్సవాలు ముగింపు సందర్భంగా విడపనకల్లు మండలంలోని చీకల గురికి గ్రామంలో వ్యవసాయ పొలంలో కూలీలకు పౌష్టిక ఆహారంపై అవగాహన కల్పించారు

## దీపావళి సందర్భంగా ఫైర్ క్రాకర్స్ స్టాల్స్ పెట్టాలంటే అనుమ్మతి తీసుకోవాలి

**ఎస్ ఐ నారాయణ**

లింగసముద్రం, కె సురేష్(శుభోదయం న్యూస్):

లింగసముద్రం మండలం సంబంధిత అధికారుల అనుమతి లేకుండా ఎవరైనా బాణసంచా తయారీ కేంద్రాలు ఏర్పాటు చేసిన, ఫైర్ క్రాకర్స్ నిల్వ కేంద్రాలు ఏర్పాటు చేసిన, ఫైర్ క్రాకర్స్ అమ్ముటకు స్టాల్స్ ఏర్పాటుచేసిన అటువంటి వ్యక్తులపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలియజేయడమైనది. ఒకవేళ ఎవరైనా ఫైర్ క్రాకర్స్ అమ్ముటకు మరియు ఫైర్ క్రాకర్స్ స్టాల్స్ ఏర్పాటు చేయదలచుకున్న వారు సంబంధిత ప్రభుత్వ అధికారుల నుండి లైసెన్స్ పొంది వారు కేటాయించిన ప్రదేశాలలో మాత్రమే బాణ సంచా స్టాల్స్ ను ఏర్పాటుచేసి అమ్మకాలను జరుపుకోవాల్సి ఉంటుందని ఎస్ ఐ నారాయణ తెలిపారు.

## ఆలయ నిర్మాణానికి ఆర్థిక విరాళం

నల్లచెరువు మండలం, రిపోర్టర్ - మాలిక్ బాషా(శుభోదయం న్యూస్):



మండల కేంద్రం నల్లచెరువులో పురాతన ఆలయమైన శ్రీ సీతారాముల వారి ఆలయ పునర్నిర్మాణ పనులకు మండలానికి చెందిన కొమ్మ సాని ఆంజనేయ దాసు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ.30 వేలు ఆర్థిక విరాళం అందజేశారు.ఈ మొత్తాన్ని గురువారం ఆలయ కమిటీ సభ్యుల చేతికి అందించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆంజనేయ దాసు కుటుంబ సభ్యులపై స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు.ఆలయ అభివృద్ధి పనుల కోసం తమ వంతుగా ముందుకొచ్చి ఆర్థిక విరాళం అందజేస్తున్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. మరింతమంది దాతలు ముందుకొచ్చి ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు దాతలకు శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు దశరథ నాయుడు,నరసింహ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు పడుచూరి నాగేష్,కేసి వెంకటనారాయణ,వేమయ్య,లక్ష్మీపతి అశోక్, రామాంజి తదితరులు పాల్గొన్నారు.


## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన న్యాయవాది కృష్ణారెడ్డి

గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు(శుభోదయం న్యూస్):



ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం జన్మదిన పురస్కరించుకుని మున్సిపల్ స్టాండింగ్ సభ్యుడు ప్రముఖ న్యాయవాది డాక్టర్ కృష్ణారెడ్డి గోవాలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేకులు కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు

# అదిరిపోయే యాక్షన్ సీన్లతో 'కాంతార చాప్టర్ 1' కొత్త ట్రైలర్




రిషబ్ శెట్టి తెరకెక్కించిన కాంతార చాప్టర్ 1 బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. అక్టోబర్ 2న విడుదలైన ఈ చిత్రం ఇప్పటి వరకు రూ. 680 కోట్లకు పైగా వసూళ్లను సాధించి పలు రికార్డులను బద్దలు కొడుతోంది. ఇప్పటికీ అత్యధిక థియేటర్స్‌లో రన్ అవుతున్న ఈ చిత్రం నుంచి కొత్త ట్రైలర్ ని రిలీజ్ చేశారు మేకర్స్. దీపావళి కానుకగా గురువారం విడుదలైన ఈ కొత్త ట్రైలర్ సినిమాలోని కీలక సన్నివేశాలన్నింటిని చూపించారు. యాక్షన్ సీన్లను హైలెట్ చేస్తూ ఈ ట్రైలర్‌ని కట్ చేశారు. రిషబ్ శెట్టి స్వీయదర్శకత్వంలో హీరోగా నటించి ఈ చిత్రంలో యువరాణి పాత్రలో రుక్మిణి వసంత్ కనిపించింది. గుల్షన్ దేవయ్య కీలక పాత్ర పోషించాడు. హెూంబలే ఫిలింస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మించింది.




## 'కె-ర్యాంప్' టీజర్, ట్రైలర్‌తో డీజే మిక్స్

తన సినిమాలను ప్రేక్షకులకు రీచ్ చేసేందుకు సాధ్యమైనంత కొత్తగా ప్రయత్నిస్తుంటారు యంగ్ హీరో కిరణ్ అబ్బవరం. ఆయన తన లేటెస్ట్ మూవీ కె-ర్యాంప్‌పై కూడా ఆడియెన్స్ లో ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తున్నారు. గతంలో తన సినిమా 'ఎస్ఆర్ కల్యాణమండపం'కు డీజే మిక్స్ చేసి ఆ కంటెంట్ ను వైరల్ చేశారు. ఇప్పుడు '%ఖ%-ర్యాంప్' టీజర్, ట్రైలర్ తో డీజే మిక్స్ చేసి యూత్ ఆడియెన్స్ ను అట్రాక్ట్ చేస్తున్నారు. ఈ డీజే మిక్స్ "%ఖ%-ర్యాంప్" మీద ఒక వైబ్ క్రియేట్ చేస్తోంది. టీజర్, ట్రైలర్ లో పేలిన డైలాగ్స్ అన్నీ ఈ డీజే మిక్స్ లో యాడ్ చేయడం కొత్త ఫీల్ కలిగిస్తోంది. జైన్స్ నాని దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌ల మీద రైజింగ్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యుక్తి తరేజా హీరోయిన్ గా నటిస్తోంది. దీపావళి పండుగ సందర్భంగా ఈ నెల 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది.

# విజయ్ దేవరకొండ సూపర్ లైనప్.. 'మనం' దర్శకుడితో రౌడీ హీరో క్రేజీ ప్రాజెక్ట్



టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ ఇటీవల 'కింగ్‌డమ్' సినిమాతో బ్లాక్‌బస్టర్ అందుకున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా ఇచ్చిన సక్సెస్‌తో విజయ్ తన కెరీర్‌ను మరింత స్పీడ్ పెంచాడు. ప్రస్తుతం అతను తన కొత్త ప్రాజెక్టులతో బిజీగా దూసుకుపోతున్నాడు. ఇప్పటికే శ్యామ్ సింగ రాయ్ దర్శకుడు రాహుల్ సంక్రిత్యన్‌తో కలిసి ఒక సినిమా చేస్తుండగా..ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత రవి కిరణ్ కోల దర్శకత్వంలో మరో ఆసక్తికరమైన చిత్రంలో నటించబోతున్నాడు. ఈ రెండు సినిమాలు ఇప్పటికే టాలీవుడ్ సర్కిల్స్‌లో బజ్ క్రియేట్ చేస్తున్నాయి. అయితే ఇవి కాకుండా మరో సూపర్ క్రేజీ కాంబినేషన్ గురించి లేటెస్ట్ బజ్ వినిపిస్తోంది 'మనం', 'గ్యాంగ్ లీడర్', '24' వంటి సూపర్ హిట్ మూవీస్‌తో తన మార్క్ చూపిన స్టార్ డైరెక్టర్ విక్రమ్ కే కుమార్ తన తదుపరి ప్రాజెక్ట్‌ను విజయ్ దేవరకొండతో చేయబోతున్నట్లు సమాచారం. ఈ కాంబో గురించి టాలీవుడ్ ఇండస్ట్రీలో మంచి బజ్ నెలకొంది. విక్రమ్ కే కుమార్ స్టోరీటెల్లింగ్ స్టైల్ ఎమోషనల్ డ్రామా, సైన్స్ ఫిక్షన్ ఎలిమెంట్స్ మిక్స్ విజయ్ దేవరకొండ ఎనర్జిటిక్ యాక్టింగ్‌తో కలిస్తే ఏం మ్యాజిక్ జరుగుతుందో అని ఫ్యాన్స్ ఊహిస్తున్నారు. ఇది విజయ్ కెరీర్‌లో మరో మైలురాయి కావచ్చని అంచనా వేస్తున్నారు. కాగా ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# హీరోయిన్‌గా చాన్స్ అందుకున్న సంయుక్త!




బింబిసారా, సార్, విరూపాక్ష వంటి సినిమాలతో ఫుల్ క్రేజ్ తెచ్చుకున్న హీరోయిన్ సంయుక్త.. ప్రజెంట్ భాషతో సంబంధం లేకుండా వరుస ప్రాజెక్టులు అనౌన్స్ చేస్తుంది. ఇప్పటికే ఈ అమ్మడు చేతిలో అఖండ 2, స్వయం భూ, నారీ నారీ నడుమ మురారి చిత్రాలతో పాటు.. పూరిసేతుపతి ప్రాజెక్టులో కూడా భాగం అయింది. ఇదిలా ఉంటే.. ఇప్పుడు ఈ హీరోయిన్ ఓ లేడీ ఓరియెంటెడ్ చిత్రాన్ని ఓకే చేసినట్లు తెలుస్తుంది. చాలా ఏళ్ల క్రితం వెంకటేష్ హీరోగా వచ్చిన 'చింతకాయల రవి' సినిమాకు దర్శకత్వం వహించిన యోగి.. ఇప్పుడు మళ్లీ రీ ఎంట్రీ ఇస్తున్నట్లు టాక్. ఈయన ఓ లేడి ఓరియెంటెడ్ మూవీని ప్లాన్ చేస్తున్నాడట. దీనికి 'బ్లాక్ గోల్డ్' అనే టైటిల్ అనుకుంటున్నట్లు టాక్. హాస్య మూవీస్ పతాకంపై రాజేష్ దండ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారని తెలుస్తుండగా.. ఇందులో ప్రధాన పాత్ర కోసం సంయుక్తను ఓకే చేసినట్లు టాక్. అంతే కాకుండా.. దీనికి సంబంధించి ఇప్పటికే 50% షూటింగ్ కంప్లీట్ అయినట్లు టాలీవుడ్ వర్గాల్లో టాక్ నడుస్తుండగా.. దీనిపై అధికారిక ప్రకటన మాత్రం ఇంకా రాలేదు. త్వరలో వచ్చే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

# ఆ ఎక్స్‌పీరియన్స్ మాటల్లో చెప్పలేను

మరాఠీ ముద్దు గుమ్మ రిద్ధి కుమార్.. ప్రస్తుతం 'ది రాజాసాబ్' సినిమాతో బిజీగా ఉంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మోస్ట్ వెయిటెడ్ మూవీ వచ్చే ఏడాది సంక్రాంతి స్పెషల్‌గా జనవరి 9 రిలీజ్ కానుంది. ఈ క్రమంలోనే రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న హీరోయిన్ రిద్ధి కుమార్ డార్లింగ్ (ప్రభాస్)పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. 'ప్రభాస్ నటించిన 'రాధే శ్యామ్' చిత్రంలో అతిథి పాత్రలో కనిపించిన నేను.. ఇప్పుడు ది రాజాసాబ్‌లో ఆయన పక్కన హీరోయిన్‌గా చేయడం చాలా సంతోషంగా ఉంది. ఇది నాకు చాలా స్పెషల్ ప్రాజెక్ట్. ఈ సినిమా ఎక్స్‌పీరియన్స్ నిజంగా ఎంతో అద్భుతంగా ఉంది. టైటిల్‌కు తగిన విధంగా షూటింగ్ సెట్స్‌ను చాలా గ్రాండ్‌గా ఏర్పాటు చేశారు. ఇక డార్లింగ్ గురించి అయితే చెప్పక్కరలేదు. ప్రభాస్ నిజంగా చాలా మంచి వ్యక్తి. ఆయనతో పని చేయడం ఎంతో ఈజీగా ఉంటుంది. ఆయన చాలా స్వీట్. ఎదుటివాళ్లను అర్థం చేసుకునే వ్యక్తి. అవసరమైన చోట సహాయం చేస్తారు.. అలాగే ఎంతో కష్టపడతారు. రాజాసాబ్ సినిమాను కచ్చితంగా మీరు అందరూ ఎంజాయ్ చేస్తారు' అని చెప్పుకొచ్చింది. కాగా.. ది రాజాసాబ్ మూవీలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్‌తో పాటు రిద్ధి కుమార్ కూడా హీరోయిన్‌గా నటిస్తుంది.





## బాహుబలి: ది ఎపిక్‌కి సరికొత్త సవాల్.. ఆ రికార్డులని బ్రేక్ చేస్తుందా?

టాలీవుడ్‌లో రీ రిలీజ్‌ల ట్రెండ్ ఇటీవల ఒక మాస్ వైబ్‌గా మారింది. అభిమానులు తమ ఫేవరెట్ హీరోల పాత బ్లాక్‌బస్టర్లను 4%ఖ% టెక్నాలజీతో మళ్లీ థియేటర్లలో చూసి ఆస్వాదిస్తున్నారు. ఈ ట్రెండ్‌లో ఎన్నో సినిమాలు మంచి వసూళ్లను సాధించగా, రీ రిలీజ్‌లకు ప్రత్యేక మార్కెట్ ఉన్నదని నిరూపించాయి. ఇప్పుడు ఈ ఫీల్డ్‌లో ఇండియన్ సినిమా దిశను మార్చిన చిత్రం అడుగుపెడుతోంది. అదే బాహుబలి. అయితే, ఇక్కడ ఓ విషయం గుర్తు పెట్టుకోవాలి. మేకర్స్ పాత ప్రింట్‌ను మళ్లీ విడుదల చేయకుండా కొత్త హంగులతో బాహుబలి: ది ఎపిక్ పేరుతో చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారు. ఈ స్పెషల్ వెర్షన్‌లో సినిమాటిక్ అప్‌గ్రేడ్స్‌తో పాటు ఇప్పటివరకు ఎవరూ చూడని కొన్ని కొత్త సన్నివేశాలు (అన్‌సీన్ షాట్స్) కూడా ఉంటాయి. ఈ కొత్త కంటెంట్, ఇప్పటికే వందల సార్లు 'బాహుబలి'ను చూసిన ప్రేక్షకులకు కూడా ఒక కొత్త అనుభూతిని ఇస్తుందని మేకర్స్ భావిస్తున్నారు. రీ రిలీజ్ ప్లానింగ్ వెనుక పెద్ద వ్యూహం ఉంది. చిత్రంతో రాజమౌళికి ప్రపంచవ్యాప్తంగా వచ్చిన గుర్తింపును ఈ ప్రాజెక్ట్‌కు బూస్ట్‌గా ఉపయోగించాలనే ప్లాన్ ఉంది. జక్కన్న మేకింగ్ స్టైల్‌ను ఇష్టపడే గ్లోబల్ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తూ, ఓవర్సీస్‌లో భారీ ప్రమోషన్లతో ఈ 'ఎపిక్' వెర్షన్‌ను విడుదల చేయాలని చూస్తున్నారు. రాజమౌళి బ్రాండ్ ఇమేజ్ ఈ రీ రిలీజ్‌కు ప్రధాన అస్సెట్‌గా మారనుంది. రీ రిలీజ్ మార్కెట్‌లో ఇప్పటికే కొన్ని సినిమాలు తమ రికార్డులను సృష్టించాయి. తమిళంలో 'గిల్లి' 4%ఖ% వెర్షన్ 32.50 కోట్లు, తెలుగులో 'ఖలేజా' 10.78 కోట్లు, 'మురారి' 8.90 కోట్లు, 'గబ్బర్ సింగ్' 8.01 కోట్లు వసూళ్లు సాధించాయి. ఇతర రీ రిలీజ్‌లు కూడా కొంత మేర విజయం సాధించాయి. అయితే మధ్య కాలంలో రీ రిలీజ్ సినిమాలకు ముందునున్నంత రెస్పాన్స్ లేదు. ఇప్పటికే 'బాహుబలి'ను థియేటర్స్, టీవీ, ఓటీటీలో ఎన్నోసారి చూసిన అభిమానులు కేవలం పాత సినిమాను మళ్లీ థియేటర్‌లో చూడడానికి రావడం కష్టం. కాబట్టి, మేకర్స్ చెప్తున్న కొత్త కంటెంట్ మాత్రమే ప్రేక్షకులను ఆకట్టుకుంటే సినిమా క్లిక్ అయ్యే అవకాశం ఉంది.